# నివాస్ న్యూస్

## తెలుగు దిన పత్రిక

సంపుటి : 01 సంచిక : 380 ఎడిటర్ : బజ్జూర్ల శ్రీనివాస్, ప్రకాష్ జాదవ్, బుధవారం.28.05.2025 పేజీలు :6 వెల : రూ.4



## రిపోర్టర్లు కావలెను

నివాస్ న్యూస్ దినపత్రికలో పనిచేయుటకు తెలంగాణ, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాలలో అన్ని జిల్లాల వారీగా స్టాఫ్ క్రైమ్ రిపోర్టర్లు నియోజక వర్గాల వారీగా ఆర్ సి ఇన్‌చార్జిలు మరియు రిపోర్టర్లు కావలెను

ఫోన్ నెంబర్ : 8099995078
97058 52875

## నివాస్ న్యూస్ డిజిటల్ పేపర్ కోసం స్కాన్ చేయండి







## ఏపీలో నేటి నుండి మహానాడు!




**అమరావతి నివాస్ న్యూస్ మే 27**

ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో నేటి నుంచి మూడు రోజుల పాటు కడపలో టీడీపీ మహానాడు జరగనుంది. 2024 ఎన్నికల్లో పార్టీ ఘన విజయం తర్వాత జరుగు తున్నతొలి మహానాడును మూడురోజులపాటు ఘనంగా నిర్వహించేందుకు అన్ని ఏర్పాట్లుపూర్తయ్యా యి. ఇందులో పాల్గొనేం దుకు రాష్ట్రం నలుమూలల నుంచి పార్టీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు తరలిరానున్నారు. మూడో రోజు గురువారం జరిగే బహిరంగ సభకు సుమారు 5లక్షల మంది హాజరవుతారని పార్టీ నాయకులు అంచనా వేస్తున్నారు. కడపలో సోమవారం ఆకాశం మేఘా వృతమై చిరుజల్లులు పడుతున్ననేపథ్యంలో ఒక వేళ వర్షం కురిసినట్లయితే మహానాడు నిర్వహణకు ఎదురయ్యే ఇబ్బందులను దృష్టిలో ఉంచుకుని అందుకు తగ్గట్లుగా ఏర్పాట్లు చేస్తున్నారు. ముఖ్యమైన అంశాలపై తీర్మానాలు ప్రవేశపెట్టడం, వాటిపై చర్చ, ఆమోదిం చడం సాధారణంగా మహానాడులో జరిగి ప్రక్రియ. ఈసారి దానికి కొంత భిన్నంగా టీడీపీ మూల సూత్రాలు, భవిష్యత్ లక్ష్యాలకు అనుగుణంగా ఆరు ప్రధాన అంశాల ప్రాతిపదికగా చర్చించనున్నారు. కార్యకర్తే అధినేత, యువగళం, తెలుగుజాతి విశ్వఖ్యాతి, స్త్రీ శక్తి, సామాజిక న్యాయం పేద ప్రగతి, అన్నదాతకు అండ వంటి అంశాలపై చర్చలు, తీర్మానాలు ఉంటాయి. మహానాడు నిర్వహణకు కడప శివారు చెర్లోపల్లిలో భారీగా ఏర్పాట్లు చేశారు. మొదటిరెండు రోజులూ ప్రతినిధుల సభ కాగా. చివరి రోజు గురువారం బహిరంగ సభ నిర్వహణకు 140 ఎకరాల్లో ఏర్పాట్లు పూర్తి చేశారు. వాహనాల పార్కింగ్ కు 450 ఎకరాలు కేటాయించారు. వేదికపై దాదాపు 450 మంది ఆసీనులు అయ్యే విధంగా ఏర్పాట్లు చేశారు.

## ఉపాధి అవకాశాల కల్పన కోసం రాజీవ్ యువవికాసం పథకం ద్వారా జూన్ రెండవ తేదీ నుంచి మంజూరు పత్రాలు ఉన్నట్లు మంత్రి సీతక్క నిరుద్యోగులకు తీపి కబురు చెప్పారు.

**హైదరాబాద్ నివాస్ న్యూస్ మే 27**



రూ. లక్ష లోపు యూనిట్లకు మొదటి దశలో ప్రొసిడింగ్స్ ఇవ్వాలని ప్రభుత్వ నిర్ణయించినట్లు తెలిపారు. రాష్ట్ర ఆవిర్భావ దినోత్సం సందర్భంగా రేవంత్ రెడ్డి ప్రభుత్వం ఎంపికైన లబ్దిదారులకు మంజూరు పత్రాలను అందించనున్నట్లు ప్రకటించారు. నిరుద్యోగ యువతకు ఇచ్చిన మాటను నిలబెట్టుకున్న ప్రభుత్వం తమదనిమంత్రి సీతక్క పేర్కొన్నారు. ఒక వైపు ప్రభుత్వ ఉద్యోగాలను కల్పిస్తూనే.. మరో వైపు స్వయం ఉపాది అవకాశాలను కల్పిస్తున్నామన్నారు. మొదటి విడతలో రూ. లక్ష లోపు యునిట్లకు ప్రొసిడింగ్స్ ఇవ్వాలని ప్రభుత్వ నిర్ణయించిందని, దరఖాస్తు చేసుకున్న నిరుద్యోగులంతా రాజీవ్ యువ వికాసాన్ని సద్వినియోగం చేసుకోవాలని మంత్రి సీతక్క సూచించారు. నిరుద్యోగుల పాలిట వరంగా రాజీవ్ యువ వికాసం నిలుస్తోందని, బడుగు బలహీన వర్గాలు, పేద యువత జీవితాల్లో రాజీవ్ యువ వికాసం వెలుగులు నింపనుందని వ్యాఖ్యానించారు

# ప్రజా ధర్మ పార్టీ ఆవిర్భావం..!

### తెలంగాణ రాష్ట్ర అధ్యక్షునిగా చుంచు కుమార్...!
### (సామాన్యుల ఆశలకు సమాధానంగా వెలసిన నూతన రాజకీయ వేదిక)





మంగపేట/ ములుగు జిల్లా – నివాస్ న్యూస్ ప్రతినిధి, మే 27:తెలంగాణ రాజకీయ విభాగంలో నూతన శకం ఆరంభమైంది. ములుగు జిల్లా మంగపేట మండలంలోని మల్లూరు గ్రామంలో వెలసిన పవిత్ర హేమాచల లక్ష్మీనరసింహస్వామి ఆలయంలో మంగళవారం ఉదయం 10:35 గంటలకు వేద మంత్రోచ్ఛారణల నడుమ ప్రజాధర్మ పార్టీ అధికారికంగా ఆవిర్భవించింది. ఆధ్యాత్మిక పవిత్రతకు, సామాజిక న్యాయానికి సంకేతంగా ఈ కార్యక్రమం ఘనంగా జరిగింది. ఈ పుణ్యక్షణంలో ఆలయ ప్రధాన అర్చకులు శేఖర్ పండితుల ఆధ్వర్యంలో ప్రత్యేక పూజలు నిర్వహించగా, జాతీయ అధ్యక్షులు ఇసంపల్లి వేణు అలియాస్ భాస్కరుడు, గౌరవ సలహాదారులు బజ్జూర్ల శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా నిర్వహించిన రాష్ట్ర స్థాయి సమావేశంలో చుంచు కుమార్ను తెలంగాణ రాష్ట్ర అధ్యక్షుడిగా ఎన్నుకోవడం జరిగింది. తన విద్యార్థి దశ నుండి ప్రజల కోసం పోరాటాలు చేసిన యువ నాయకుడికి ఈ బాధ్యతలు అప్పగించడం గర్వకారణమని జాతీయ అధ్యక్షుడు ఇసంపల్లి వేణు వెల్లడించారు. "ధర్మమే మన మార్గం – ప్రజలే మా శక్తి" అన్న నినాదంతో ప్రజల హక్కుల కోసం గ్రామ గ్రామానికి వెళ్ళి, సమస్యలపై ఉద్యమించేందుకు ఈ పార్టీ సిద్ధంగా ఉందని నేతలు స్పష్టం చేశారు. ప్రజా ధర్మ పార్టీ న్యాయం, ధర్మం, నిజాయితీ అనే మూల సూత్రాలతో సాగనుందని, ఇది రాజకీయాలను మానవీయ దృష్టితో చూడాలనే కొత్త కోణాన్ని తెచ్చిందని నేతలు అభిప్రాయపడ్డారు. ఈ ఆవిర్భావం సామాన్య ప్రజల ఆశలకు నూతన భరోసాగా మారుతుందన్న ఆశాభావం వ్యక్తమవుతోంది. ఇకపై ప్రజల సమస్యలకు ప్రతిస్పందించే, ప్రజల కోసం ప్రజలే ముందుండే రాజకీయ వేదికగా ప్రజాధర్మ పార్టీ తన పాత్రను ఆవిష్కరించనుంది.

## తెలంగాణలో మంత్రివర్గ విస్తరణ పై నేటి క్లారిటీ



**హైదరాబాద్ నివాస్ న్యూస్ మే 27**

కొలిక్కి వచ్చిన తెలంగాణ కేబినెట్ విస్తరణ తెలంగాణలో మంత్రివర్గ విస్తరణపై నేడు తుది నిర్ణయం వెలువడే అవకాశాలు కనిపిస్తున్నాయి. ఈ నేపథ్యంలో సీఎం రేవంత్ రెడ్డి నిన్న ఢిల్లీలో ఏఐసీసీ నేత కేసీ వేణుగోపాల్‌తో భేటీ అయ్యారు. అదే విధంగా, ఇవాళ ఆయన కాంగ్రెస్ సీనియర్ నాయకుడు రాహుల్ గాంధీతో సమావేశమై విస్తరణపై తుదిరూపురేఖలు ఖరారు చేసే అవకాశముంది. విస్తరణలో భాగంగా ఐదుగురు కొత్తవారికి మంత్రివర్గంలో స్థానం కల్పించే అంశంపై పార్టీలో చర్చలు జరుగుతున్నట్టు సమాచారం. ఇప్పటికే రెండు నెలల క్రితమే విస్తరణపై కేసీ వేణుగోపాల్, రాహుల్ గాంధీ, మల్లికార్జున ఖర్గే లతో రాష్ట్ర నేతలు పలు విడతలుగా చర్చలు జరిపిన సంగతి తెలిసిందే. ఇప్పుడు సీఎం రేవంత్ ఢిల్లీ పర్యటన నేపథ్యంలో మంత్రివర్గ విస్తరణ మళ్లీ హాట్ టాపిక్‌గా మారింది. పలువురు నాయకుల పేర్లు విస్తృతంగా ప్రచారంలోకి వచ్చాయి. మంత్రి పదవికి తమకే అవకాశం ఉందంటూ కొందరు ఇప్పటికే సన్నద్ధమవుతున్నారు. ఈ క్రమంలో కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి, వివేక్, శ్రీహరి ముదిరాజ్, సుదర్శన్ రెడ్డి లాంటి నాయకుల పేర్లు ఎక్కువగా వినిపిస్తున్నాయి.

## సింగరేణి కార్మికుల సంక్షేమమే లక్ష్యం ఎమ్మెల్సీ కవిత



**హైదరాబాద్ నివాస్ న్యూస్ మే 27**

బీఆర్ఎస్ ఎమ్మెల్సీ కల్వ కుంట్ల కవిత నేతృత్వంలో సింగరేణి జాగృతి ఆవిర్భా వించింది. ఇవాళ తన నివాసంలో సింగరేణి కార్మికులతో కవిత సమావేశమై చర్చించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్సీ కవిత మాట్లాడుతూ.. కార్మికుల సంక్షేమమే లక్ష్యం గా కార్యాచరణ ఉంటుం దన్నారు. టీబీజీకేఎస్‌తో సమన్వయం చేసుకుంటూ పని చేస్తామన్నారు. బహుజనులు, యువతకు ప్రాధాన్యత కల్పిస్తాం అని కవిత స్పష్టం చేశారు. సింగరేణి 11 ఏరియాలకు కో ఆర్డినేటర్లను నియమిం చినట్లు పేర్కొన్నారు. సింగరేణి కార్మికుల సంక్షేమ మే లక్ష్యంగా, సంస్థను కాపాడటమే ధ్యేయంగా సింగరేణి జాగృతి ఏర్పాటైం దన్నారు. సింగరేణి ప్రాంతం లో తెలంగాణ జాగృతి ప్రత్యేక కార్యక్రమాలు చేపడుతాం అన్నారు. కేసీఆర్ నాయకత్వంలో డిపెండెంట్ ఉద్యోగాలను పునరుద్దరిం చి సింగరేణిని రక్షించుకు న్నామని.. అలాంటి సంస్థను కాంగ్రెస్ ప్రభుత్వం తమ అవినీతితో అంతం చేయాలని చూస్తోంది. సీఎం రేవంత్ రెడ్డి ప్రధాని నరేంద్రమోదీ కోసం పని చేస్తున్నాడని అందుకే కార్మికుల ప్రయోజనాలు దెబ్బతీసే లేబర్ కోడ్ గురించి ఒక్కమాట మాట్లాడటం లేదు. అలియాస్ నేమ్స్ కార్మికుల సమస్యలు పరిష్కరించాలి అని కవిత డిమాండ్ చేశారు.

## మాజీ మంత్రి కేటీఆర్ కు మళ్లీ ఏసీబీ నోటీసులు



**హైదరాబాద్ నివాస్ న్యూస్ మే 27**

తెలంగాణలో సంచలనం రేపిన ఫార్ములా ఈ కార్ రేస్ కేసులో మళ్లీ కలకలం రేగింది. మాజీ మంత్రి, బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసి డెంట్ కేటీఆర్ కి ఈ కేసులో ఏసీబీ మళ్లీ నోటీసులు ఇచ్చింది. మంగళవారం విచారణకు రావాలని నోటీసుల్లో పేర్కొంది. తనకు ఏసీబీ నోటీసులు ఇచ్చినట్లు కేటీఆర్ ఎక్స్ లో తెలిపారు. ముందుగానే నిర్ణయించ బడ్డ పలు కార్య క్రమాల నిమిత్తం లండన్,

(మిగతా 2లో)

# కడపను క్లీన్ స్వీప్ చేద్దాం సీఎం చంద్రబాబు

**కడప జిల్లా నివాస్ న్యూస్ మే 27**



ఆంధ్రప్రదేశ్ రాష్ట్రానికి దశ దిశ కడప మహానాడు అని టీడీపీ అధినేత, ఏపీ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు అన్నారు. కడపలో టీడీపీ మహానాడు మంగళవారం అట్టహాసంగా ప్రారంభమైంది. ఈ సందర్భంగా సీఎం చంద్ర బాబు మాట్లాడు తూ..పార్టీ కార్యకర్తల పోరాటం, త్యాగాలే నేటి అధికారమని అన్నారు. పార్టీ పనైపోయిం దన్న వాళ్ల పనైపోయింది తప్ప తెలుగుదేశం జెండా రెపరెపలాడుతూనే ఉంద న్నారు. విధ్వంస పాలనలో ఎత్తిన జెండా దించకుండా పోరాటం చేసిన శ్రేణులకు వందనం.

కడపను క్లీన్ స్వీప్ చేద్దాం..

ఎన్నికల్లో జనసేన, బీజేపీల సహకారం మరువలేం. కార్యకర్తల త్యాగాలకు శిరస్సు వంచి నమస్కరిం చటంతో పాటు పోరాడిన వారికి సముచిత స్థానం కల్పిస్తామని చంద్రబాబు తెలిపారు. మహానాడు వేదికగా సిద్దాంతాలు, విధానాలు, ఆలోచనలు పంచుకునే ఏకైక పార్టీ తెలుగుదేశం. దేవుడి గడప కడపలో జరిపే తొలి మహానాడు చరిత్ర సృష్టించబోతోంది.

గత ఎన్నికల్లో కడపలో 10కి 7అసెంబ్లీ స్థానాలు గెలిచి సత్తా చాటాం. ఈసారి మరింత కష్టపడి క్లీన్ స్వీప్ చేద్దామని చంద్ర బాబు పిలుపునిచ్చారు దేశంలోని అనేక రాజకీయ పార్టీల్లో తెలుగుదేశం యూనివర్సిటీ నాయకులే ఉన్నారు.

బీసీలు యాచించే స్థాయి నుంచి శాసించే స్థాయికి తెచ్చిన పార్టీ తెలుగుదేశం. రాజకీయాల్లో తెలుగుదేశం తెచ్చిన అతిపెద్ద విప్లవం సామాజిక న్యాయం. తెలుగుదేశం పార్టీని చూసే దేశంలోని అనేక రాజకీయ పార్టీలు బీసీలను గుర్తించ టం ప్రారంభించాయి. దేశంలో కేంద్రం తీసుకున్న అనేక కీలక నిర్ణయాల్లో తెలుగుదేశం పాత్ర ఉంది. ఆంధ్రప్రదేశ్ ఈ రోజు ఆలోచించే విధానాలు దేశం రేపు ఆలోచిస్తుందనేది అనేక సార్లు రుజువైందని చంద్రబాబు అన్నారు. ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో నేరస్తులకు చోటు ఉండదని మహానాడు వేదికగా స్పష్టం చేస్తున్నానని చంద్రబాబు అన్నారు. రాజకీయ అవినీతిని తెలుగుదేశం పట్టించుకోదనే అపోహ వద్దు. ఎవరు అవినీతి చేసినా కక్కించే బాధ్యత ఎన్డీయే ప్రభుత్వానిదని చంద్రబాబు చెప్పారు. గత వైసీపీ ప్రభుత్వ అవినీతిపై పారదర్శకంగా విచారణ జరుగుతోంది. అక్రమార్కులను శిక్షించే బాధ్యత ప్రజలు మనకు ఇచ్చారు. శిక్ష ఆలస్యం కావొచ్చు.. కానీ, అక్రమా ర్కులు తప్పించుకోలేరని చంద్రబాబు స్పష్టం చేశారు. 1989 నుంచి అవినీతిపై రాజీలేని పోరాటం అసత్య ఆరోపణలు చేయకుండా అవినీతి పరుల భరతం పట్టేవరకూ రాజీలేని పోరాటం చేసింది ఒక్క తెలుగుదేశ పార్టీయే. ఓబుళాపురం అక్రమ మైనింగ్, రాజా ఆఫ్ కరప్షన్ అంశాల్లో తెలుగుదేశం పోరాటం నిజమని న్యాయ స్థానాల్లో రుజువైంది. అవినీతి పరుల భరతం పడుతూనే వచ్చే పదేళ్లలో చేపట్టే విధానాలను ఆటో పైలట్ లో పెట్టి తెలుగు జాతిని నెంబర్1 స్థానంలో ఉంచుతామని చంద్రబాబు నాయుడు అన్నారు.

## మొదటి పేజీ తరువాయి

# మాజీ మంత్రి కేటీఆర్ కు మళ్లీ ఏసీబీ నోటీసులు

అమెరికా వెళ్లాల్సి ఉందన్న కేటీఆర్.. తాను తిరిగి హైదరాబాద్ వచ్చాక వెంటనే ఏసీబీ విచారణకు హాజరవుతానం టూ కేటీఆర్ ఏసీబీ అధి కారులకు తెలియజేసినట్లు సమాచారం. ఫార్ములా ఈ కార్ రేస్ కేసులో మే 28న విచా రణకు హాజరు కావాలని ఏసీబీ నాకు నోటీసు ఇచ్చింది. చట్టాన్ని గౌరవించే పౌరుడిగా నేను కచ్చితంగా విచారణ ఏజెన్సీలకు సహ కరిస్తా. నేను చాలా ముందు గానే పలు కార్యక్రమాల కోసం లండన్, అమెరికాకు వెళ్లాలని ప్లాన్ చేసుకున్నా ను.నేను తిరిగి వచ్చిన వెంటనే ఏసీబీ విచారణకు హాజరవుతాను. ఏసీబీఅధికారులకు కూడా ఇదే విషయాన్ని లిఖితపూర్వకం గా తెలియజేశానన్నారు.

# కవిత విషయంలో ఏం చేస్తారు? బి ఆర్ ఎస్ లో కవిత లేఖ వ్యవహారం హాట్ టాపిక్గా మారింది



**హైదరాబాద్ నివాస్ న్యూస్ మే 27**

ఇదే అంశంపై నిన్న కెసిఆర్–కేటీఆర్ భేటీ అనంతరం ఆమె విషయంలో పార్టీ ఎలా ముందుకెళ్తుందన్నది ఆసక్తిగా మారింది. ఈ వ్యవహారంపై పార్టీ నేతలు మాట్లాడొద్దని ఆదేశించిన అధిష్టానం, లోలోపల చక్కదిద్దే ప్రయత్నాలు చేస్తోందని సమాచారం. కవితతో KCR నేరుగా మాట్లాడే అవకాశముంది. ఆమెను బుజ్జగిస్తారా? మందలిస్తారా? అనంతరం కవిత ఎలా స్పందిస్తారు అనేది చర్చనీయాంశంగా మారింది.

# మళ్లీ ఫార్ములా – కేటీఆర్కు ఏసీబీ నోటీసులు !




**హైదరాబాద్ నివాస్ న్యూస్ మే 27**

భారత రాష్ట్ర సమితి వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ కు మరోసారి ఏసీబీ నోటీసులు జారీ చేసింది. ఫార్ములా ఈ రేసు కేసులో 28వ తేదీన తమ ఎదుట హాజరు కావాలని నోటీసుల్లో ఆదేశించారు. గతంలో ఓ సారి ఏసీబీ ఈ కేసు అంశంలో ప్రశ్నించింది. అప్పట్లోనే మరోసారి పిలుస్తారని ప్రచారం జరిగింది కానీ ఎలాంటి నోటీసులు రాలేదు. కానీ హఠాత్తుగా ఇప్పుడు మరోసారి నోటీసులు జారీ చేసింది. పెద్దగా సమయం కూడా ఇవ్వకుండా.. రెండు రోజుల్లోనే తమ ఎదుట హాజరు కావాలని ఆదేశించడం హాట్ టాపిక్ గా మారింది. నిజానికి ఈ కేసులో కేటీఆర్ ను ఎప్పుడో అరెస్టు చేస్తారని అనుకున్నారు. కేటీఆర్ కూడా మెంటల్గా ప్రిపేరయ్యారు. కొన్ని సందర్భాల్లో పోలీసులు ఆయన ఇంటికి వస్తున్నారని క్యాడర్ ను కూడా సమీకరించారు. కానీ అరెస్టులు జరగలేదు. ఆ కేసు సైలెంట్ అయిపోయింది. అదో లొట్టపీసు కేసు అని కేటీఆర్ ఎగతాళి చేసేవారు. ఇప్పుడు ఆ కేసులో మరోసారి కదలిక ప్రారంభమయింది. ఫార్ములా ఈ కేసులో కేటీఆర్ పై కేసు నమోదు చేసి చర్యలు తీసుకోవడానికి గవర్నర్ అనుమతి కూడా లభించింది. ఎన్నికలకు ముందు ఫార్ములా ఈ రేసు కంపెనీకి ఎలాంటి అనుమతులు లేకుండా యాభై కోట్లు బదిలీ చేశారు. అది నిబంధనలకు విరుద్ధమని కేసు నమోదు అయింది. తాము డబ్బులు పంపామని కేటీఆర్ అంటున్నారు. అయితే ఎలాంటి అనుమతులు లేకుండా పంపడం నేరమని కేసులు పెట్టారు. ఈ కేసులో కేటీఆర్ ను అరెస్టు చేయడానికి అవకాశం ఉంది. కానీ వేడి పూర్తిగా తగ్గిపోయిన తర్వాత ఇప్పుడు హఠాత్తుగా నోటీసులు జారీ చేసి ఏసీబీ అధికారులు ఎలాంటి చర్యలు తీసుకుంటారన్నది ఆసక్తికరంగా మారింది.


# రాజీవ్ యువవికాసం రేపటితో ఎంపిక పూర్తి




**హైదరాబాద్ నివాస్ న్యూస్ మే 27**

రాజీవ్ యువవికాసం స్కీమ్ లబ్ధిదారుల ఎంపిక ప్రక్రియ రేపటితో ముగియనుంది. మొత్తం 16.22 లక్షల మంది దరఖాస్తు చేసుకోగా కమిటీలు పరిశీలన చేపట్టి అర్హుల జాబితాను సిద్ధం చేస్తున్నాయి. రేపు జిల్లాల ఇన్చార్జి మంత్రుల ఆమోదంతో కలెక్టర్లు ఫైనల్ లిస్టు ఖరారు చేయనున్నారు. జూన్ 2 నుంచి లబ్ధిదారులకు మంజూరు పత్రాలు పంపిణీ చేయనున్నారు. ఈ ఏడాది 5 లక్షల మందికి లబ్ధి చేకూర్చాలని ప్రభుత్వం లక్ష్యంగా పెట్టుకుంది.

# ఐఏఎస్ అధికారి అంటూ యువకులను నమ్మించి మోసం చేస్తున్న కిలాడి లేడీ అరెస్ట్



**నల్లగొండ జిల్లా నివాస్ న్యూస్ మే 27**

డాక్టర్ ప్రత్యూష ఐఏఎస్గా చలామణీ అవుతూ యువకులను మోసం చేసి డబ్బులు వసూలు చేస్తున్న కిలాడి లేడీ సరితను అరెస్టు చేసిన పోలీసులు నల్గొండ జిల్లా మిర్యాలగూడ మండలం లావుడి తండాకు చెందిన సరిత అలియాస్ ప్రత్యూష విద్యార్థిని ముసుగులో హాస్టల్లో ఉంటూ తోటి యువతుల సెల్ ఫోన్లు, నగదు దొంగలించేది కొంతకాలంగా డబ్బున్న వారిని టార్గెట్ చేస్తూ తాను డాక్టర్, ఐఏఎస్, డీఎస్పీ కూతురు అంటూ రకరకాల పదవులను వాడుకొని యువకులను మోసం చేస్తున్న సరిత ఏడాది క్రితం ఒక వైద్యుడిని బెదిరించి రూ. 5 లక్షలు వసూలు చేసిన సరిత మరో యువకుడిని డబ్బు ఇవ్వకపోతే చంపేస్తానని బెదిరించి మరీ డబ్బులు వసూలు చేసిన సరిత మూడు రోజుల క్రితం డైల్ 100 ద్వారా పోలీసులకు ఫోన్ చేసి తాను డీఎస్పీ సతీమణిని అంటూ ఒకసారి, యువతి హత్య జరిగిందని మరోసారి పోలీసులను ఆటపట్టించిన సరిత సరిత పైన చైతన్యపురి, ఉప్పల్, నల్గొండ టూ టౌన్, మిర్యాలగూడ వన్ టౌన్, నార్కెట్పల్లి, నల్గొండ పోలీస్ స్టేషన్లలో చోరీ కేసులు నమోదు చేసిన పోలీసులు నిన్న ఒక చోరీ కేసులో సరితను అరెస్టు చేయగా, వాస్తవాలు బయటపడడంతో రిమాండ్కు తరలించిన పోలీసులు

# తారు రోడ్డు నిర్మాణానికి మోక్షం ఎప్పుడో.

## సామాజిక కార్యకర్త బిజ్వార్ మహేష్ గౌడ్



నివాస్ న్యూస్ ప్రతినిధి. నారాయణపేట జిల్లా ఉట్కూరు. మండల. పరిధిలోని జక్లేర్ చెరువు కట్టపై గతంలో తారు రోడ్డు ఉండేదని దానిలో కొద్దిపాటిగా మాత్రమే గతుకులతో ఉండేదని ఆ కొద్దిపాటి రోడ్డు గతుకుల వరకు తారు రోడ్డుని తీయకుండా గుత్తేదారులు పూర్తిగా చెరువు కట్టపై మొత్తం సుమారు కిలోమీటర్ మేర తారు రోడ్డును తవ్వేసి వదిలేసారని అలాంటి కంకర తేలిన రహదారిపై తారు రోడ్డు కు మోక్షం ఎప్పుడు కలుగుతుందోనని బిజ్వార్ మహేష్ గౌడ్ మంగళవారం.ఒక ప్రకటనలో పేర్కొన్నారు.ఈ రహదారిపై ఏడాదిన్నరగా వివిధ రకాల వాహనదారులు ప్రయాణం చేస్తూ తీవ్ర ఇక్కట్లు ఎదుర్కొంటూ వాహనాలు నడుపుతున్నారని తక్షణమే అధికారులు స్పందించి రహదారికి తారు వేసి వాహనదారుల ఇబ్బందులను తొలగించాలని మహేష్ గౌడ్ డిమాండ్ చేశారు.

# ఆలస్యంగా వెలుగులోకి వచ్చిన ఘటన




**హైదరాబాద్ నివాస్ న్యూస్ మే 27**

ఎల్బీనగర్లో పూజల పేరుతో ఒక మహిళను నమ్మించి మోసం చేసిన నాగోల్ కి చెందిన శ్రీ రేణుకా ఎల్లమ్మ తల్లి జ్యోతిష్యాలయం పూజారి సాయి రాజ్. కుటుంబ సమస్యలు తీరుస్తానని చెప్పి పూజల పేరుతో 32000 నగదు, 5 తులాల బంగారు ఆభరణాలు తీసుకున్న పూజారి... సాయి రాజ్ పై నాగోల్ పోలీస్ స్టేషన్ లో పిర్యాదు చేసిన బాధితురాలు... పూజారి సాయిరాజ్ 316, (2) 318(4) బి ఎం ఎస్ సెక్షన్ కేసు నమోదు చేసిన పోలీసులు పరారీలో నిందితుడు సాయిరాజ్

# సంవత్సర కాలం పాఠశాలకు పోకుండా.. ఫుల్ శాలరీ తీసుకున్న గవర్నమెంట్ టీచర్

## విద్యాశాఖ మంత్రి రేవంత్ రెడ్డి పాలనలో గాడి తప్పిన ప్రభుత్వ టీచర్లు

**నివాస్ న్యూస్ ప్రతినిధి**




నల్గొండ జిల్లా దేవరకొండ నియోజకవర్గంలోని కొర్రతండ ప్రాథమిక పాఠశాలలో విద్యార్థులు లేక పోవడంతో గత ఏడాది జులైలో గాగిలాపురం పాఠశాలకు డిప్యూటేషన్ పై వెళ్లిన పర్వీన్ సుల్తానా అయితే ఆమె విధులకు హాజరు కాకపోగా అప్పుడప్పుడు దేవరకొండకు ఆమె వెళ్లినప్పుడు హాజరు పట్టికలో సంతకాలు తీసుకున్న ప్రధానోపాధ్యాయుడు వేణుమాధవ్ ఏడాది కాలంగా విధులకు డుమ్మా కొడుతూ ప్రభుత్వ జీతం తీసుకుంటూ సుల్తానా సుల్తానా అవినీతిలో పాలు పంచుకున్న హెడ్ మాస్టర్ వేణు మాధవ్, ఇన్ ఛార్జ్ మాజీ ఎంఈవో సామ్యా నాయక్ సుల్తానాకు వచ్చిన జీతంలో సగం జీతాన్ని షేర్ చేసుకున్న వేణు మాధవ్, సామ్యా నాయక్ డీఈవో భిక్షపతికి ఉపాధ్యాయ సంఘాలు ఫిర్యాదు చేసిన పట్టించుకోని వైనం దీంతో డీఈవో భిక్షపతి వ్యవహారంపై తాడో పేడో తేల్చుకునేందుకు డీఈవో కార్యాలయాన్ని ముట్టడించేందుకు ప్లాన్ చేసి ఉపాధ్యాయ సంఘాల నేతల దీంతో మహిళా టీచర్తో పాటు హెడ్ మాస్టర్ వేణు మాధవ్, ఇన్చార్జ్ మాజీ ఎంఈవోగా ఉన్న సామ్యా నాయక్ను కూడా సస్పెండ్ చేసిన విద్యా శాఖ ఉన్నతాధికారులు

# పదవ తరగతిలో ఉత్తమ ఫలితాలు సాధించిన విద్యార్థులకు సన్మానం





నివాస్ న్యూస్ ప్రజలది నారాయణపేట జిల్లా.ముదిరాజ్ ఎంప్లాయిస్ ప్రొఫెషనల్స్ అసోసియేషన్ ఎం ఈ పి ఏ.నారాయణపేట జిల్లా శాఖ ఆధ్వర్యంలో ముదిరాజ్ అభినందన సభలో భాగంగా 10 వ తరగతిలో పరీక్షలో 500 పైగా మార్కులు సాధించిన మాగనూర్ గ్రామానికి చెందిన ముదిరాజ్ విద్యార్థులు పాటిమీదీ భారతి, కోల్పుర్ నవీన, గుర్రం హేమలత లకు పులి దేవేందర్ ముదిరాజ్ రాష్ట్ర ఎం ఈ పి ఏ అధ్యక్షులు, బొర్ర జ్ఞానేశ్వర్ ముదిరాజ్ రాష్ట్ర ముదిరాజ్ కమీషన్ చైర్మన్ వారు సన్మానించారు. అలాగే డీఎస్సీ ఉత్తీర్ణులై ఉద్యోగం పొందిన వాకిటి నరసింహ కూడా సన్మానించారు ఇట్టి కార్యక్రమంలో మాగనూర్ మత్స్యశాఖ సహకార సంఘం అధ్యక్షులు పూంజనూర్ ఆంజనేయులు, ప్రధాన కార్యదర్శి గడ్డం నరేష్, సంఘం డైరెక్టర్స్ వాకిటి శ్రీనివాస్, బులిమెని దేవప్ప, దండు సాబెన్న ఇట్టి విద్యార్థులకు మరియు ఉపాధ్యాయులు పి. నరేందర్, వాకిటి నరసింహకు మత్స్యశాఖ సహకార సంఘం తరుపున సన్మానించారు.

# ట్రాన్స్ జెండర్లకు ఇందిరమ్మ ఇళ్లు మంత్రి సీతక్క

**హైదరాబాద్ నివాస్ న్యూస్ మే 27**



ట్రాన్స్జెండర్ల సాధికారత మరియు భాగస్వామ్యం వైపు ఒక కీలక అడుగు వేస్తూ, తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం 2024 డిసెంబర్లో హైదరాబాద్లో 44 మంది ట్రాన్స్జెండర్లను ట్రాఫిక్ అసిస్టెంట్లుగా నియమించింది. సమాజంలో వారిని చేర్చుకోవడానికి వారికి ఉపాధిని కల్పించడానికి ఇది ఒక ముఖ్యమైన చర్య. ప్రభుత్వ ఉద్యోగాలలో ట్రాన్స్జెండర్ వర్గాన్ని చేర్చుకోవాలని దేశంలోనే మొదటిసారిగా నిర్ణయం తీసుకున్న రాష్ట్రం తెలంగాణ. ప్రభుత్వం దీనిని పైలట్ ప్రాజెక్ట్గా తీసుకుని, ఆరు నెలల తర్వాత వీరి ప్రవర్తన మరియు వారిపై వచ్చే అభిప్రాయాల ఆధారంగా ప్రభుత్వానికి ఒక నివేదిక ఇవ్వాలని కోరింది. సచివాలయంలో ఉన్నత స్థాయి సమావేశం, ఈ రోజు సచివాలయంలో, తెలంగాణ పంచాయతీ రాజ్, గ్రామీణాభివృద్ధి, వాటర్ మరియు మహిళా శిశు సంక్షేమ శాఖ మంత్రి ధనసరి అనసూయ సీతక్క అధ్యక్షతన ఒక సమీక్షా సమావేశం జరిగింది. ఈ సమావేశానికి శ్రీ సి.వి. ఆనంద్ ఐపిఎస్, డిజి మరియు హైదరాబాద్ పోలీసు కమిషనర్, శ్రీమతి అనితా రామచంద్రన్ ఐఎఎస్, ప్రభుత్వ కార్యదర్శి, మహిళా, శిశు అభివృద్ధి మరియు సామాజిక సంక్షేమ శాఖ (WCD&SC), . శైలజ, డైరెక్టర్/కమిషనర్, వికలాంగులు, సీనియర్ సిటిజన్లు మరియు ట్రాన్స్జెండర్ల సాధికారత విభాగం (PWDSC&TGP), ట్రాన్స్జెండర్ల ఎన్.జి.ఓ. సంస్థల సభ్యులు మరియు ఇటీవల నియమితులైన ట్రాఫిక్ అసిస్టెంట్లు హాజరయ్యారు. ఈ సందర్భంగా ధనసరి సీతక్క మాట్లాడుతూ, ప్రభుత్వం తీసుకున్న ఈ నిర్ణయం దేశ చరిత్రలోనే ఒక మైలురాయి అని అన్నారు. హైదరాబాద్లో ట్రాఫిక్ అసిస్టెంట్లుగా వారు చేస్తున్న విధులు అందరినీ సంతృప్తి పరిచాయని ఆమె అభినందించారు.. ఇతర రాష్ట్ర ప్రభుత్వాలు మరియు కేంద్ర ప్రభుత్వం కూడా ఈ దిశగా చర్యలు చేపడుతున్నాయని ఆమె తెలిపారు. ట్రాన్స్జెండర్ వర్గానికి అంగవైకల్య కోటా కింద ఇందిరమ్మ ఇళ్లు కేటాయిస్తామని ఆమె ప్రకటించారు. జిల్లాలో ఇప్పటికే మైత్రీ క్లినిక్లు ఏర్పాటు చేశామని, ఇతర ప్రభుత్వ విభాగాల్లో కూడా వారికి మరిన్ని అవకాశాలు కల్పించడానికి కృషి చేస్తామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమం యొక్క ప్రధాన లక్ష్యం, ట్రాన్స్జెండర్ వర్గానికి సమాన అవకాశాలు కల్పించి, అందరినీ సమాజంలో భాగం చేయడమే అని మంత్రి పునరుద్ఘాటించారు


# ఐపీఎల్ ముగింపు వేడుకలు సాయుధ బలగాలకు అంకితం

**హైదరాబాద్ నివాస్ న్యూస్ మే 27**



ఐపీఎల్ 2025 సీజన్ ముగింపు ఉత్సవాలను భారత సాయుధ బలగాల కు అంకితమిస్తున్నట్టు బీసీసీఐ ప్రకటించింది. ఆపరేషన్ సిందూర్'లో మన సైనికులు చూపిన అసమాన ధైర్యసాహసాల కు గౌరవ సూచకంగా ఈ నిర్ణయం తీసుకున్నట్లు బీసీసీఐ వెల్లడించింది. జూన్ 3న అహ్మదాబాద్ లోని నరేంద్ర మోదీ స్టేడియంలో ఈ ముగింపు వేడుక జరగనుంది. సుమారు 45 నిమిషాల పాటు సాగే ఈ కార్యక్రమా న్ని పూర్తిగా సాయుధ బలగాల సేవలకు గుర్తుగా నిర్వహించనున్నారు. ఈ సందర్భంగా బీసీసీఐ ప్రతినిధి సైకియా మీడియా తో మాట్లాడుతూ, ఆపరేషన్ సిందూర్'లో మన సాయుధ బలగాలు ప్రదర్శించిన ధైర్యసాహసా లు, నిస్వార్థ సేవలకు బీసీసీఐ సెల్యూట్ చేస్తోంది. వారి వీరోచిత కృత్యాలు దేశానికి స్ఫూర్తినిస్తూ, మనల్ని కాపాడుతున్నా యి. వారికి నివాళిగా, ముగింపు వేడుకను సాయుధ బలగా లకు అంకితం చేయాలని నిర్ణయించుకున్నాం. క్రికెట్ మన దేశంలో ఒక మక్కువ కావచ్చు, కానీ దేశం, దాని సార్వభౌమాధికారం, సమగ్రత మరియు భద్రత కంటే ఏదీ గొప్పది కాదు. మన సాయుధ బలగాల పట్ల మేమెంతో గర్వపడు తున్నాం... వారికి కృతజ్ఞ తలు తెలియజేస్తున్నాం" అని వివరించారు. ముగింపు వేడుకకు సాయుధ బలగాల సీనియర్ అధికారులను ఆహ్వానించినట్లు సైకియా తెలిపారు. మ్యాచ్ సమయంలో స్టేడియంలో కొన్ని స్టాండ్లను కూడా సాయుధ బలగాల సిబ్బం దికి కేటాయించనున్నట్లు ఆయన పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో దేశభక్తి గీతాలను ఆలపించడంతో పాటు, మిలిటరీ బ్యాండ్ ప్రదర్శన కూడా ఉండే అవకాశం ఉంది. ఇది దేశ వీరులకు ఒక గంభీరమైన నివాళిగా నిలుస్తుందని ఆయన ఆశాభావం వ్యక్తం చేశారు. ఐపీఎల్ 2025 గ్రాండ్ ఫినాలేకు ముందు ప్రముఖ గాయకులతో ఒక సంగీత విభావరిని కూడా ఏర్పాటు చేసేందుకు బీసీసీఐ సన్నాహాలు చేస్తోంది. జమ్మూ కశ్మీర్లోని పహల్గామ్లో జరిగిన ఉగ్రదాడిలో 26 మంది పౌరులు మరణించిన ఘటన అనంతరం, మే 7న భారత్ 'ఆపరేషన్ సిందూ ర్'ను చేపట్టిన విషయం తెలిసిందే. పాకిస్థాన్ మరియు పాక్ ఆక్రమిత కాశ్మీర్లోని ఉగ్రవాద స్థావరాలపై ఈ ఆపరేషన్ ద్వారా కచ్చితమైన దాడులు నిర్వహించారు. ఈ పరిణామాల నేపథ్యం లో భారత్, పాకిస్థాన్ల మధ్య ఉద్రిక్తతలు పెరగ డంతో ఐపీఎల్ 2025ను వారం రోజుల పాటు నిలిపివేశారు. కాల్పుల విరమణ ఒప్పందం ప్రకటించిన తర్వాత, మే 17న టోర్నమెంట్ తిరిగి ప్రారంభమైంది.

# ఆ నలుగురికి మంత్రి పదవి ఫిక్స్ ఆశావహులకు అధిష్టానం బిజిగింపులు.



హైదరాబాద్ నివాస్ న్యూస్ మే 27

తెలంగాణ అన్నీ అనుకున్నట్లుగా జరిగితే 10 రోజుల్లో కేబినెట్ విస్తరణ జరిగే అవకాశం ఉన్నది. ప్రస్తుతం 4 స్థానాలను భర్తీ చేసి మిగతా రెండు పదవులను పెండింగ్‌లో పెట్టేందుకు అధిష్టానం మొగ్గుచూపినట్టు సమాచారం.

సామాజిక సమీకరణల నేపథ్యంలో మంత్రి పదవులు ఇవ్వడం సాధ్యం కాని పలువురు ఆశావహులకు పార్టీ పదవులు ఇవ్వాలని నిర్ణయం తీసుకున్నట్టు విశ్వసనీయ వర్గాల ద్వారా తెలిసింది. ఈ మేరకు సదరు లీడర్లను పార్టీ పెద్దలు బుజ్జగిస్తున్నారు. ఒక వేళ ఆ లీడర్లు సంతృప్తి చెందక పేచీ పెడితే.. విస్తరణ వాయిదా వేసి స్థానిక ఎన్నికల తర్వాత చేపట్టాలనే నిర్ణయానికి వచ్చినట్టు తెలిసింది.

ఒకేసారి రెండు జాబితాలు

లఏడాదిన్నర కాలంగా పలు కారణాల వల్ల కేబినెట్ విస్తరణ వాయిదా పడుతూ వస్తున్నది. రెండు రోజులుగా ఢిల్లీలో ఉన్న సీఎం రేవంత్.. కేసీ వేణుగోపాల్‌తో అటు పార్టీ పదవులు, ఇటు కేబినెట్ విస్తరణపై చర్చలు జరిపారు. ఒకేసారి రెండు జాబితాలను ప్రకటించాలని భావిస్తున్నారు. మంత్రి పదవులు దక్కని వారికి పార్టీ పదవులు ఇచ్చి సంతృప్తి పరచాలని భావిస్తున్నట్టు తెలిసింది. అందుకు ఆశావహుల నుంచి వచ్చే అభిప్రాయాలను బట్టి విస్తరణ ఆధారపడి ఉంటుందని టాక్. అసంతృప్తి వ్యక్తమైతే స్థానిక ఎన్నికల తర్వాతే మంత్రి వర్గ విస్తరణ చేపట్టేందుకు ప్లాన్ చేస్తున్నట్టు తెలిసింది. లేదంటే అలకలు, అసంతృప్త నేతలు ఎన్నికల్లో సహాయ నిరాకరణ చేపడితే పార్టీ విజయానికి ఇబ్బందిగా మారే ప్రమాదం ఉంటుంది.

ఆ నలుగురు ఫైనల్

కేబినెట్ విస్తరణపై సీఎం రేవంత్ ఏఐసీసీ నేత కేసీ వేణుగోపాల్‌తో సుదీర్ఘంగా మంతనాలు జరిపారు. సామాజిక వర్గాల వారీగా మంత్రి పదవులు ఆశిస్తున్న ఎమ్మెల్యేల వివరాలను సేకరించారు. ఉమ్మడి నిజామాబాద్ జిల్లా నుంచి సుదర్శన్ రెడ్డి పేరు దాదాపుగా ఖరారైంది. బీసీ సామాజిక వర్గం నుంచి వాకిటి శ్రీహరి, మైనార్టీ నుంచి ఎమ్మెల్సీ అమీర్ అలీఖాన్, ఎస్సీ నుంచి వివేక్ పేర్లను ఎంపిక చేశారని తెలుస్తున్నది. బీసీ సామాజిక వర్గం నుంచి మరొకరికి మంత్రి ఇవ్వాలని డిమాండ్ వస్తుండటంతో ఆ సామాజిక వర్గానికి చెందిన సీనియర్ ఎమ్మెల్యేల జాబితాను అధిష్టానం పరిశీలించినట్టు టాక్.

కేసీ వేణుగోపాల్ బుజ్జగింపులు

రెడ్డి సామాజిక వర్గం నుంచి రాజగోపాల్ రెడ్డి, మల్ రెడ్డి రంగారెడ్డి మంత్రి పదవి కోసం పోటీ పడుతుండటంతో వీరిలో ఒకరికి డిప్యూటీ స్పీకర్, మరొకరికి పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ పదవి ఇవ్వాలనే నిర్ణయానికి వచ్చినట్టు తెలుస్తున్నది. కానీ, తనకు డిప్యూటీ స్పీకర్ పోస్టు వద్దని మల్‌రెడ్డి రంగారెడ్డి ఇప్పటికే తన అభిప్రాయాన్ని సీఎం రేవంత్ రెడ్డికి చెప్పినట్లు టాక్. కానీ, మరోసారి ఆయన్ను బుజ్జగించే ప్రయత్నాలు చేస్తున్నట్టు తెలిసింది. అలాగే రాజగోపాల్ రెడ్డికి కేసీ వేణుగోపాల్ స్వయంగా ఫోన్ చేసి పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ పదవి ఆఫర్ చేసినట్టు ప్రచారం జరుగుతున్నది. వీలైతే రాహుల్‌తోనూ మాట్లాడించే అవకాశం ఉన్నట్టు టాక్. ఒకవేళ రాజగోపాల్ వర్కింగ్ ప్రెసిడెంట్ పదవి తీసుకునేందుకు ఒప్పుకుంటే విస్తరణ త్వరగా పూర్తవుతుందని పార్టీ సీనియర్లు అభిప్రాయపడుతున్నారు.

ఎస్టీలకు చీఫ్ విప్ లేదా డిప్యూటీ స్పీకర్

మంత్రి వర్గంలో ఎస్టీ లంబాడాలకు ప్రాతినిధ్యం లేదు. ఇప్పుడున్న పరిస్థితుల్లో ఆ వర్గానికి మంత్రి పదవి దక్కడం కష్టమనే అభిప్రాయాలు వ్యక్తమవుతున్నాయి. దీంతో పార్టీలో సీనియర్ ఎమ్మెల్యేగా ఉన్న బాలు నాయక్‌కు కేబినెట్ హోదాతో సమానంగా ఉండే డిప్యూటీ స్పీకర్ లేదా చీఫ్ విప్ పదవి ఇచ్చే అవకాశాలు ఉన్నాయి. భవిష్యత్‌లో జరిగే కేబినెట్ పునర్ వ్యవస్థీకరణలో లంబాడాలకు మాత్రం మంత్రి పదవి ఇస్తామనే హామీని ఏఐసీసీ ఇచ్చినట్టు తెలుస్తున్నది.

# కాంగ్రెస్ గూటిలోకి.?

## బీ ఆర్ ఎస్ ........కోవర్ట్.!

## మీకు రుచించినా, రుచించక పోయినా ఇది యదార్థం.!

హైదరాబాద్ నివాస్ న్యూస్ మే 25

మూసిన కన్ను తెరవకపోయినా,
తెరిచిన కన్ను మూయకపోయినా,
శ్వాస తీసుకుని వదలకపోయినా,
వదిలిన శ్వాస తీయకపోయినా,
ఈ లోకంలో ఈ జన్మకు అదే చివరి చూపు.!

ఫెయిర్ అండ్ లవ్‌లీలు, సున్నిపిండితో నున్నగా తన ముఖాన్ని తీర్చిదిద్దుకుని ఫ్లెక్సీ లలో ఫోటోలు కట్టుకుంటేనే రాజకీయ నాయకుడు అవుతాడా.?

మనం ఎవ్వరం అయినా సరే కొందరు కోవర్టులు ఎంతటి రాజకీయ నాయకుడిని అయినా గాని, విరోధులై, స్నేహితులవలె నమ్మించి నిర్దాక్షిణ్యంగావారి పగను తీర్చుకుంటారు. అప్పుడు పశ్చాతాపపడినా, వెనక్కి తిరిగి చూసుకున్న గాని కాలం తిరిగి రాదు. ఆ నాయకుడికి దారి దొరకదు.

ఈ క్షణం మాత్రమే నీది, దీనిని పదిలంగా రక్షించుకో.. మరుక్షణం ఏవరిదో.?

ఏమవుతుందో ఎవరికి తెలుసు.? కానీ నీపై నమ్మకంతో సమర్థవంతమైన నాయకుడిగా గ్రహించి గర్జించి అర్జించి నిన్ను గెలిపించారు ఓటర్లు, సమర్థవంతాన్ని నిర్లక్ష్యం చేస్తే, చీడపురుగులను ఏరివేయకపోతే మీ పదవికి న్యాయం చేసిన వారు కాదు మీరు.!

ఈ ప్రపంచాన్ని భస్మీ పటలం చేసే
అణ్వాయుధాలు నీవద్ద ఉన్నా
నీ రాజకీయ న్యాయదేవతకు తగ్గట్టు నిర్ణయాలు తీసుకోకపోతే ఎప్పుడు ఆగుతుందో మీ రాజకీయ ప్రస్థానం
ఆ పరమాత్మకి తప్ప ఎవరికీ తెలియదు.!
రాజకీయ రంగంలోకి నీవు అద్దెకు
ఉండటానికి వచ్చావు.!
అద్దె ఇంటిని విడిచివెళ్లేటప్పుడు
మన సామాన్లు మనం తీసుకెళ్లినట్టు
మనం చేసిన కర్మలను మనతో
మోసుకువెళ్లక తప్పదు...!

నీవు ప్రాతినిధ్యం వహించే నియోజకవర్గంలో చెట్టుకి, పుట్టకి, రాయికి, రప్పకి ఉన్న ఆయుర్ధాయం కూడా మనకి లేదు. ఈ భూమ్మీద రాజకీయ కాలమనే వాహనంలో ఒక చోట ఎక్కి మరో చోట దిగిపోతాం. మనం సహప్రయాణికులం మాత్రమే.కుటుంబం, స్నేహాలు, శత్రుత్వాలు రాజకీయాలు అన్నీ భ్రమ, అంతామాయా.! ఏదీ శాశ్వతం కాదు మన చేతిలో ఏది ఉండదు.! ఉన్నన్ని రోజులు వెనక ముందు చూసుకుని సక్రమంగా కాపాడుకోవాలి,

దీపం ఉండగానే ఇల్లు
చక్కపెట్టుకోవడం అంటే పదవిలో
ఉండగానే సంపాదించుకోమని కాదు.!

ప్రజలు అధికారం ఇచ్చినందుకు నాలుగు పుణ్యకర్మలు ఆచరించి, ఈ రాజకీయ రణరంగమనే ఈ జీవకోటిలో నీవు మాత్రం చేయగలిగే ఉత్తమ కర్మలను ఆచరించడమే పరమార్థం.

కావున నిరంతరం ప్రజా క్షేమములోనే ధ్యానంతో ఉంటూ సత్యమైన మార్గం ద్వారా ఓటర్ల హృదయాలను ఆర్జించి,

నీనియోజకవర్గ ప్రజలకు ప్రభుత్వ ఫలాలను అర్హుల అభ్యున్నతికి ఎంతో కొంతపంచుతూ ఉన్నతంగా సాగిన వారే రేపు పదవి ఉన్నా లేకపోయినా అతడు శాశ్వత ప్రజాప్రతినిధిగా నిలిచిపోతాడు.

ఇలాగే మాజీ స్పీకర్ కి వెన్నుపోటు.

గట్లనే మాజీ ఎమ్మెల్యే గండ్ర వెంకటరమణారెడ్డి కి కూడా వెన్నుపోటు.

కొందరు కోవర్టులకు ఇలా వెన్నుపోటు పొడవకపోతే వారికి వస్తుంది పన్ను పోటు.!

ఇప్పుడు ఆ మాజీ టిఆర్ఎస్ పార్టీ నాయకుడు (కాదు కాదు కార్యకర్త మాత్రమే)అనుకుంటున్న వ్యక్తి కాంగ్రెస్ పార్టీలోకి వచ్చింది వెన్నుపోటు పొడవడానికే.!?

బి ఆర్ ఎస్ పార్టీ మాజీ ఎమ్మెల్యేలతో టచ్.!
మరి కాంగ్రెస్ పార్టీలోకి వచ్చి.
ఏమి చేస్తున్నాడో మీకు తెలుసా.?
చెప్పవే ఓ లచ్చి.

అ లచ్చవ్వ నిజమే అంటుంది మేము వేసిన ప్రశ్నకు సమాధానము ఇచ్చి.

అతడిని కాంగ్రెస్ పార్టీలోకి రమ్మని పిలిచింది లేదు.
కాంగ్రెస్ కండువా అతడి మెడకు వేసింది లేదు.
గండ్ర సత్యనారాయణ రావు ఎమ్మెల్యేగా గెలిచాక పిల్లిలాగా




నంగి నంగి కాంగ్రెస్ గూటిలోకి వచ్చి.
ఇక్కడి లాగం అంతా గుంజీ,
గులాబీ నేతలకు సమాచారం ఇచ్చి.
పెద్ద కారు వేసుకుని పెద్దమనిషి లాగా వచ్చి.
పిలవని పేరంటానికి వచ్చి.
పెద్ద మనిషి లాగా బిల్డప్ ఇచ్చి.
నమ్మించే కోసం పెద్ద పెద్ద ఫ్లెక్సీలు కట్టి.

ఆ మండల సీనియర్ రాజకీయ నాయకులను కనుమరుగు చేయాలని తలపెట్టి.

ఇప్పుడిప్పుడే చిన్న చిన్నగా గోతులు తవ్వుతున్నాడు గడ్డపార పట్టి.

వ్యాపారంలో గొడవలు సృష్టించి గతంలో కూడా మాజీ ఎమ్మెల్యే సోదరుడిపై కేసు పెట్టి.

పరోక్షంగా అతని ఓటమికి కారణమై.

తిరిగి చేతులు కలిపి టిఆర్ఎస్ పార్టీ చాప కిందికి నీరు తేవాలని ఆలోచన పెట్టి.

ఆ ఎమ్మెల్యేను బదునామ్ చేసే కోసం తలపెట్టి.

గతంలో జరిగిన ఎన్నికల ముందు అతనితో చేతులు కలిపినట్టు డ్రామాలు ఆడి రక్తి కట్టి.

ఆ మాజీ ఎంపీటీసీ, కాలేజీ నుండి టీసి ఇచ్చి ఆ విద్యార్థిని మీ ఇంటికి పంపించినట్టు ప్రధాన భూమిక పోషించాడు ఆ ఎంపీటీసీ. ఆ ఎమ్మెల్యే ఓటమి అతడికి దీపావళి పండుగ అయ్యింది.

గోతులు తవ్వి తవ్వి ఓటమి చెందే కోసం కారణమయ్యాడు.

మరి ఇప్పుడు గోతులు తవ్వడానికే వచ్చాడు అంటున్న అసలైన కాంగ్రెస్ నాయకులు కార్యకర్తలు.

ముందు నుండి కాంగ్రెస్ పార్టీలో ఉన్న వారిని కనుమరుగు చేసే కోసం కుట్రలు.

వెనుక వచ్చిన అతడికి కొమ్ములు వచ్చినట్టు పెద్ద పెద్ద ఫ్లెక్సీలు.

భూపాలపల్లి నియోజకవర్గంలో అసలైన కాంగ్రెస్ నాయకుల కంటనీరు.

తులసి వనంలో గంజాయి మొక్క అవతారం ఎత్తాడు అతడు.

ఆ గంజాయి మొక్కను తుంచి వేయకపోతే తులసి వనం గంజాయి వనం లాగా మారే ప్రమాదం.

భూపాలపల్లి మాజీ శాసనసభ్యులు ఇద్దరికీ కూడా ఇలాగే గోతులు తవ్విన వారు చాలామంది ఉన్నారు.

మరి ప్రజల మనిషిగా ప్రజా దీవెనలు అందుకుంటున్న భూపాలపల్లి శాసనసభలు గండ్ర సత్యనారాయణ రావుకు తెలిసి ఊరుకుంటున్నాడా.? తెలిసి కూడా తెలియనట్టు నటిస్తున్నాడా.?

కాంగ్రెస్ నాయకులు కార్యకర్తలు ఇష్టపడి కష్టపడి గండ్ర సత్యనారాయణ రావును ఎమ్మెల్యేగా గెలిపిస్తే.!?

ఇలాంటి గులాబీ కోవర్టులు కాంగ్రెస్ పార్టీలోకి వస్తే ఎవరి కొంపలు మునగనున్నాయి.!?

చాప కింద నీరులా టేకు కర్రకు పట్టిన చెదలులా, అతడి ఎంట్రీ.!

గతంలో మాజీ శాసనసభ్యులు సిరికొండ మధుసూదనా చారిపై కూడా కొందరు కోవర్టులు బహిరంగంగా ఆరోపణలు చేసి ఆయన ఓటమికి కారకులయ్యారు.

కాంగ్రెస్ పార్టీ నుండి టిఆర్ఎస్ పార్టీలోకి వచ్చిన మాజీ శాసనసభ్యులు గండ్ర వెంకట రమణారెడ్డి కూడా అందరు నా వాళ్లే అని పిలుచుకున్నాడు గులాబీ కండువాలు మెడలో వేశాడు.

ఆ గులాబీ కండువలతోనే ఉరి తాళ్లు అల్లారు ఆయన ఓటమికి ప్రధాన కారకులు అయ్యారు.

ఇప్పుడు భూపాలపల్లి నియోజకవర్గంలో కొందరు నాడు గండ్ర సత్యనారాయణ ఓటమికి కంకణాలు కట్టుకున్న వారు ఆ కంకణాలు తెంపేసి కాంగ్రెస్ గూడులోకి వచ్చారు వారు ఏ తాళ్లు అల్లుతున్నారు.? ఏ కుట్రలు పన్నుతున్నారు.? జర తెలుసుకోవయ్యా ఆదర్శవంతమైన భూపాలపల్లి శాసనసభ్యులు గండ్ర సత్యనారాయణరావు.

# గెలుపు ఓటములు సహజం..


## ఆత్మవిశ్వాసంతో పరీక్షలు రాయాలి: ఐటిడిఏ పి.ఓ. బి.రాహుల్ ఐఏఎస్



నివాస న్యూస్ పాల్వంచ

పదవ తరగతిలో ఫెయిల్ అయిన గిరిజన విద్యార్థినీ విద్యార్థుల భవిష్యత్తును దృష్టిలో పెట్టుకొని వేసవి సెలవులు వినియోగించుకోకుండా మీకోసం పాటుపడుతున్న ఉపాధ్యాయుల నమ్మకాన్ని వమ్ము చేయకుండా తప్పనిసరిగా సప్లమెంటరీ పరీక్షలు బాగా రాసి ప్రథమ శ్రేణిలో ఉత్తీర్ణులు కావాలని ఐటిడిఏ ప్రాజెక్టు అధికారి బి. రాహుల్ అన్నారు. మంగళవారం నాడు పాల్వంచ లోని ఆశ్రమ పాఠశాలలో గిరిజన విద్యార్థులకు పదవ తరగతి సప్లిమెంట్ పరీక్షలకు నిర్వహిస్తున్న శిక్షణ తరగతులను ఆయన పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ...పదవ తరగతిలో ఫెయిల్ అయినంత మాత్రాన నిరుత్సాహ పడకుండా ఉపాధ్యాయులు బోధిస్తున్న పాఠ్యాంశాలను శ్రద్ధతో విని పరీక్షలు బాగా రాసి ఉత్తీర్ణులు కావాలని అన్నారు.ప్రతిరోజు క్రమం తప్పకుండా తరగతులు హాజరై..ఏ సబ్జెక్టులో ఫెయిల్ అయ్యారో వాటికి సంబంధించిన సబ్జెక్ట్ టీచర్లను అడిగి సందేహాలను నివృత్తి చేసుకోవాలని,ఫెయిల్ అయిపోయామని ఆలోచన మనసులో పెట్టుకోకుండా ఆత్మవిశ్వాసంతో పరీక్షలు పాస్ కావాలని అన్నారు. సప్లమెంటరీ పరీక్ష రాసే విద్యార్థులకు బోధిస్తున్న తరగతులను ఆయన పరిశీలించి విద్యార్థులు ఏ సబ్జెక్టులలో ఫెయిల్ అయినారో ఆ సబ్జెక్టులకు సంబంధించిన పూర్తి ఇతివృత్తాలను అంశాలను విద్యార్థులు పూర్తిస్థాయిలో సన్నద్ధం అయ్యేలా ఉపాధ్యాయులు కృషి చేయాలని సూచించారు. అనంతరం పాఠశాల పరిసరాలను పరిశీలించి, జిల్లా కలెక్టర్ ఆధ్వర్యంలో నిర్మాణం చేపట్టిన టాయిలెట్, మరుగుదొడ్ల కరెంటు కనెక్షన్లను ఆయన పరిశీలించారు. ఈ కార్యక్రమంలో సహాయ ప్రాజెక్టు అధికారి జనరల్ డేవిడ్ రాజ్ , పాఠశాల హెచ్ఎం భద్రు,వార్డెన్ ప్రమోద్, తెలుగు ఇంగ్లీష్ గణితం, సామాన్య, సాంఘిక శాస్త్రం సంబంధించిన సబ్జెక్టు టీచర్లు పాల్గొన్నారు.

# సింగరేణి 11 ఏరియాలకు కోఆర్డినేటర్లను నియమించిన ఎమ్మెల్సీ కవిత



హైదరాబాద్ నివాస్ న్యూస్ మే 27

సింగరేణి కార్మికుల సంక్షేమమే లక్ష్యంగా, సంస్థను కాపాడటమే ధ్యేయంగా సింగరేణి జాగృతి ఏర్పాటు సింగరేణి ప్రాంతంలో తెలంగాణ జాగృతి ప్రత్యేక కార్యక్రమాలు చేపడుతుందని.. బహుజనులు, యువతకు ప్రాధాన్యత కల్పిస్తామని ఎమ్మెల్సీ కవిత వెల్లడి..


# తెలుగు భాష మాధుర్యాన్ని పిల్లలకు అందించండి:జిల్లా అకాడమిక్ మానిటరింగ్ అధికారి నాగరాజశేఖర్



నివాస్ న్యూస్ పాల్వంచ

తెలుగు భాష మాధుర్యాన్ని పిల్లలకు అందించి, తెలుగు భాష పట్ల మక్కువను పెంచవలసిన బాధ్యత తెలుగు ఉపాధ్యాయులపై ఉన్నదని జిల్లా అకాడమిక్ మానిటరింగ్ అధికారి ఏ. నాగరాజశేఖర్ అన్నారు.జిల్లాలోని తెలుగు ఉపాధ్యాయులకు కొత్తగూడెంలోని జిల్లా విద్యా శిక్షణ కేంద్రంలో జరుగుతున్న చివరి విడత వృత్యంతర శిక్షణా కార్యక్రమ శిబిరాన్ని సందర్శించిన ఆయన మాట్లాడుతూ ప్రస్తుత ఆంగ్ల మాధ్యమ ఒరవడిలో తెలుగు భాష కనుమరుగయ్యే ప్రమాదం ఉన్నదని,దీనిని సమర్థవంతంగా ఎదుర్కొని పిల్లలలో తెలుగు భాషలో ఉన్నటువంటి వివిధ ప్రక్రియలైన కథలు రాయటం, కథలు చెప్పటం,పద్యాలు రాయటం, పద్య పఠనం, ఇంకా అనేక ప్రక్రియలను పరిచయం చేసి పిల్లలలో ఉన్న సృజనాత్మకతను వెలికి తీయవలసిన బాధ్యత తెలుగు ఉపాధ్యాయులదేనని గుర్తు చేశారు.తెలుగు ఉపాధ్యాయులు కేవలం పబ్లిక్ పరీక్షలలో పిల్లలు ఉత్తీర్ణత సాధించడమే లక్ష్యంగా పనిచేయకుండా తెలుగు సాహిత్యాన్ని,తెలుగుకు సంబంధించిన వివిధ గ్రంథాలను చదివేటట్లుగా పిల్లలను ప్రోత్సహించాలని సూచించారు.దీనికై పాఠశాలలో ఉన్న గ్రంథాలయ పుస్తకాలను విరివిగా వినియోగించాలని కోరారు.ఈ కార్యక్రమంలో శిక్షణ కేంద్ర ఇన్చార్జ్ బి.నీరజ,రాష్ట్ర పరిశీలకులు మడత భాస్కర్ గౌడ్,డిఆర్పీలు కృష్ణార్జునరావ్, రామచంద్రరావు,సత్య సాయిరాం,భూక్య.కర్ణ పాల్గొన్నారు.

# వచ్చేనెల చేప మందు పంపిణీ!



హైదరాబాద్ నివాస్ న్యూస్ మే 27

హైదరాబాద్ నాంపల్లి ఎగ్జిబిషన్ గ్రౌండ్స్‌లో చేపమందు పంపిణీకి తేదీలు ఖరారయ్యాయి. ఎగ్జిబిషన్ సొసైటీ, రాష్ట్ర ప్రభుత్వం, బత్తిని హరినాథ్ కుటుంబ సభ్యుల నేతృత్వంలో జూన్ 8, 9 తేదీల్లో చేప మందును పంపిణీ చేసేందుకు ఏర్పాట్లు జరుగుతున్నాయి. చేపమందు పంపిణీ ఏర్పాట్లపై సోమవారం అధికారులు సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈసారి 32 కౌంటర్లలో చేపమందు పంపిణీ ఉంటుందని, జూన్ 8న ఉదయం 8.30లకు ప్రారంభమయ్యే చేపమందు పంపిణీ మరుసటి రోజు రాత్రి 10 గంటల వరకు కొనసాగుతుందని నిర్వాహకులు తెలిపారు.

# డిఆర్ డిపోకు తలుపులేవి?

నివాస్ న్యూస్ ప్రతినిధి

వేపాడ:డిఆర్ డిపోకు తలుపులు లేకపోవడంతో అందులో నిల్వ ఉంచిన నిత్యావసర సరుకులకు రక్షణ కరువైంది. జిల్లా అధికారులు, ప్రజా ప్రతినిధులు సభలు, సమావేశాలు డిఆర్ డిపో ప్రాంతంలో నిర్వహించినా వారికి ఈ విషయం కానరాక పోవడం గమనార్హం. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు గిరిజనాభివృద్ధికి కృషి చేస్తున్నామని గిరిజనులకు తోడ్పాటు అదించే విధంగా కార్యాచరణలు, ప్రణాళికలు నిర్వహిస్తూ గిరిజన అభివృద్ధిలో వారి ప్రాంతాలను సస్యశ్యామలం చేస్తామని సమావేశాలలో ఊకదంపుడు ప్రసంగాలు చేయడమే తప్ప కనీసం గిరిజనుల నిత్యవసర సరుకులు అందించే ఒక భవనాన్ని కూడాసక్రమంగా ఏర్పాటు చేయకపోవడం పట్ల ఈ ప్రభుత్వాలకు ప్రజా ప్రతినిధులకు అధికారులకు గిరిజనులపై ఎంత చిత్తశుద్ధి ఉందో తేటతెల్లమవుతుంది. గిరిజనులకు అందించాల్సిన సంక్షేమ పథకాలు సక్రమంగా అమల జరిగేంత వరకూ గిరిజనుల అభివృద్ధి సాధ్యం కాదనే చెప్పాలి. అందుకు ఉదాహరణ మండలం లోని కొండగంగుపూడి గ్రామ సచివాలయ పరిధిలో గల గిరిజన గ్రామాల దుస్థితి.. మండలం లోని కొండగంగుపూడి పంచాయతీ పరిధిలో కొండగంగుపూడి, కాటయ్యగరువు, సంఘంవలస, సారవాని పాలెం, సొంటివానిపాలెం, చిట్టివానిపాలెం, బంగారయ్యపేట, సీతారాంపురం, పాతూరు, దిబ్బపాలెం గ్రామాల ప్రజలు నిత్యవసర సరుకులను కొండగంగుపూడి గ్రామంలో గల గిరిజన ప్రైమరీ కో ఆపరేటివ్ మార్కెటింగ్ సొసైటీ లిమిటెడ్ కాశీపట్నం ఆధ్వర్యంలో అందిస్తూ ఉంటారు. గిరిజనులకు ప్రభుత్వం అందించే నిత్యవసర సరుకులు నిల్వ చేసే డిఆర్ డిపో భవనం శిథిలావస్థకు చేరి చాలా



సంవత్సరాలు అయినప్పటికీ భవన సంరక్షణ పట్టించుకోకపోవడం ఉన్న భవనానికి తలుపులు కిటికీలు లేకపోవడం భవనంలో ఉన్న లోపల ఒక్క గదిలో నిత్యవసర సరుకులు అన్నిటిని పెట్టడం వర్షాలు వచ్చినప్పుడు కొద్దిపాటి సరుకులు తడిసి పాడవడం షరా మామూలుగా జరుగుతున్నవే. ఈ డీపో ప్రాంత పరిధిలో జిల్లా అధికారులు,ప్రజాప్రతినిధులు సభలు సమావేశాలు ఎక్కువగా నిర్వహిస్తూ ఉంటారు. ఈ విషయమే స్థానిక గిరిజనులు వారితో ఎన్నిసార్లు ప్రస్తావించినా స్పందించిన దాఖలాలే లేవు. ఈ పాలకులకు గిరిజనుల ఓట్లు కావాలిగాని వారి అభివృద్ధి సంక్షేమానికి మాత్రం ప్రాధాన్యతను ఇవ్వరని, గిరిజనులకు కేటాయించిన నిధులు ఏమవుతున్నట్లని, పలువురు గిరిజనులు ప్రశ్నిస్తున్నారు. డిఆర్‌డిపోకు తలుపులు లేకపోవడం వల్ల నిత్యావసరాలకు రక్షణ కరువై గిరిజనులు ఇబ్బందులు పడుతున్నట్లు చెబుతున్నారు. ఇప్పటికైనా డిఆర్ డిపో కోసం నూతన భవనాన్ని నిర్మించి గిరిజనులకు ప్రభుత్వాలఅందించే నిత్యవసర సరుకులు సక్రమంగా అందేలా చూడాలని ఈ సచివాలయ పరిధిలో గల గిరిజన గ్రామాల గిరిజనులు కోరుతున్నారు.

# తెలంగాణలో ముందే పలకరించిన తొలకరి రాష్ట్ర అవసరాలకు సరిపడా లేని ఎరువులు, విత్తనాలు

## కావాల్సిన యూరియా 4 లక్షల టన్నులు అందుబాటులో ఉన్నది 1.7 లక్షల టన్నులే
## అవసరమైన 2.4 కోట్ల పత్తి విత్తన ప్యాకెట్లకు సిద్ధంగా ఉన్నవి 40 లక్షల ప్యాకెట్లే
## పచ్చిరొట్ట విత్తనాలదీ అదే పరిస్థితి
## సీజన్ ముందుకు రావడంతో విత్తనాలు, ఎరువుల కోసం రైతుల ఎదురుచూపులు

హైదరాబాద్ నివాస్ న్యూస్ మే 27

హైదరాబాద్, మే 27: తొలకరి చినుకు ముందే పలకరించడంతో రైతులు వ్యవసాయ పనులు మొదలుపెడుతున్నారు. అయితే, ఈ సీజన్‌కు అవసరమైన ఎరువులు, విత్తనాలను రైతులకు అందుబాటులో ఉంచడంలో వ్యవసాయ శాఖ విఫలమైందనే విమర్శలొస్తున్నాయి. రాష్ట్ర అవసరాలకు తగినంత స్థాయిలో ఎరువులు, విత్తనాలు ప్రస్తుతానికి అందుబాటులో లేవని తెలుస్తున్నది. ముఖ్యంగా యూరియా, పత్తి విత్తనాల కొరత ఏర్పడే అవకాశం ఉన్నదని వ్యవసాయ శాఖ అధికారులే ఆందోళన వ్యక్తంచేస్తున్నారు. ఈ వానకాలంలో 1.34 కోట్ల ఎకరాల్లో పంటల సాగుకు వ్యవసాయ శాఖ ప్రణాళిక రూపొందించింది. ఇందులో అత్యధికంగా 66.8 లక్షల ఎకరాల్లో వరి, 6 లక్షల ఎకరాల్లో మొక్కజొన్న, 50 లక్షల ఎకరాల్లో పత్తి, 9 లక్షల ఎకరాల్లో సోయా పంటలు సాగవుతాయని అంచనా వేసింది.



యూరియా కొరత తప్పదా?

ఈ సీజన్‌కు 9.8 లక్షల టన్నుల యూరియా అవసరమని అంచనా. అయితే ప్రస్తుతం ప్రైవేటు వ్యాపారులు, ప్రభుత్వం వద్ద కలిపి 3.17 లక్షల టన్నుల యూరియా మాత్రమే అందుబాటులో ఉన్నట్టు తెలిసింది. రైతులు ఎక్కువగా యూరియా కోసం ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘాల (ప్యాక్స్) మీద ఆధారపడతారు. ప్యాక్స్‌కు యూరియాను సరఫరా చేసే మార్క్‌ఫెడ్ వద్ద నిల్వలు అడుగంటినట్టు తెలిసింది. సీజన్‌కు ముందే మార్క్‌ఫెడ్ వద్ద సుమారు 4లక్షల టన్నుల బఫర్ స్టాక్ ఉండాలి. కానీ, శనివారం నాటికి 1.72 లక్షల టన్నుల యూరియా మాత్రమే అందుబాటులో ఉన్నది. ఉండాల్సిన దాని కన్నా 2.28లక్షల టన్నులు తక్కువగా ఉన్నది. ఈ కొరతకు తోడు కేంద్రం నుంచి రావాల్సిన యూరియా రావడం లేదని వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు ఇటీవల పేర్కొన్నారు. ఏప్రిల్, మే నెలకు కలిపి 3.3 లక్షల టన్నుల యూరియా రాష్ట్రానికి రావాల్సి ఉండగా 1.72లక్షల టన్నులు మాత్రమే వచ్చింది. అంటే 1.58 లక్షల టన్నులు తక్కువగా వచ్చింది. ఈ విధంగా మార్క్‌ఫెడ్ బఫర్ స్టాక్ నిల్వలు తక్కువగా ఉండి, కేంద్రం నుంచి రావాల్సిన యూరియా రాకపోవడంతో రాష్ట్రంలో యూరియా కొరత తప్పదనే ఆందోళన వ్యవసాయ శాఖ అధికారుల్లో వ్యక్తమవుతున్నది. ఈ ప్రభావం సాగుపై పడుతుందని, రైతులకు ఇబ్బంది తప్పదనే అభిప్రాయాలు వ్యక్తమవుతున్నాయి.

విత్తనాలకూ కొరతే

ఎరువులతోపాటు విత్తనాలకు కూడా కొ రత తప్పేలా కనిపించడం లేదు. ముఖ్యంగా గత సంవత్సరం మాదిరిగానే పత్తి, పచ్చిరొట్ట విత్తనాలకు తిప్పలు తప్పేలా లేవు. ఈ సీజన్‌లో 50లక్షల ఎకరాల్లో పత్తి సాగవుతుందని అంచనా వేశారు. ఇందుకోసం కనీసం కోటిన్నర పత్తి విత్తన ప్యాకెట్లు అవసరం. అయితే వ్యవసాయ శాఖ మాత్రం 2.4 కోట్ల పత్తి విత్తన ప్యాకెట్లు అందుబాటులో ఉంచేలా ప్రణాళిక రూపొందించింది. కానీ, ప్రస్తుతం 40 లక్షల విత్తన ప్యాకెట్లు మాత్రమే క్షేత్రస్థాయిలో అందుబాటులో ఉన్నట్టు అధికారులు తెలిపారు. దీనికితోడు పచ్చిరొట్ట విత్తనాల విషయంలోనూ ఇదే పరిస్థితి నెలకొన్నది. ప్రభుత్వం 1.94 క్వింటాళ్ల పచ్చిరొట్ట విత్తనాలను అందుబాటులో ఉంచాలని ఆదేశిస్తే.. విత్తనాభివృద్ధి సంస్థ 97 వేల టన్నులకు మా త్రమే ప్రణాళిక రూపొందించింది. ఇందులో ప్రస్తుతం సగం విత్తనాలే క్షేత్రస్థాయికి చేరినట్టు తెలిసింది. పలు జిల్లాల్లో రైతుకు పచ్చిరొట్ట విత్తనాలు ఒక్క సంచి మాత్రమే ఇస్తున్నట్టు సమాచారం. అది కూడా క్యూలైన్లలో నిలబడితే గానీ లభించడం లేదని చెప్తున్నారు.

ముందుకొచ్చిన సీజన్

గతంతో పోల్చితే ఈ ఏడాది సీజన్ చాలా ముందుకొచ్చింది. సాధారణంగా జూన్ మొదటి వారంలో కేరళను తాకే రుతుపవనాలు ఇప్పటికే వచ్చేశాయి. రాష్ట్రవ్యాప్తంగా తొలకరి జల్లులు కురుస్తున్నాయి. దీంతో రైతులు పంటల సాగుకు సన్నద్ధమవుతున్నారు. అధికారులు మాత్రం మారిన వాతావరణ పరిస్థితులకు అనుగుణంగా వేగంగా కదలడం లేదు. జూన్ ప్రణాళిక ప్రకారమే పనిచేస్తున్నారు. ఇప్పుడు సీజన్ సుమారు 20 రోజులు ముందుకు రావడంతో రైతులకు అవసరమైన విత్తనాలు, ఎరువులు సరఫరా చేసేందుకు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు.

# కరస్గుత్తి వైన్స్ సిండికేట్ దందా..

## పాత స్టాకు కొత్త రేటు..
## రోడ్డుపైనే తాగి పడుతున్న యువకులు..
## వైన్ షాప్ లో పనిచేస్తున్న బాల కార్మికులు

నివాస్ న్యూస్/ నారాయణఖేడ్..

నారాయణఖేడ్ నియోజకవర్గం లోని కరస్ గుత్తి బార్డర్ కర్ణాటక సరిహద్దు కావడంతో, వైన్స్ షాప్ సిండికేట్ గా మారి. వైన్స్ షాప్ యాజమాన్యం, మండలంలోని గ్రామాలలో బెల్ట్ షాపులను ఏర్పాటు చేసి ప్రతిరోజు వైన్స్ షాప్ నుంచి ఇష్టానుసారంగా మద్యం అమ్ముతున్నారు. క్వార్టర్ కు10నుంచి, ఆఫ్ 20, ఫుల్40 వరకు వైన్స్ యజమానులు బెల్టు షాపులు దగ్గర వసూలు చేస్తున్నారు. ఇక బెల్ట్ షాప్ యజమానులు, క్వార్టర్ కు 30 నుంచి 40 రూపాయలు, ఆఫ్ కు వచ్చేసి 60 నుంచి 80 రూపాయలు, ఫుల్ బాటిల్ కు వచ్చేసి 120 నుంచి 180 రూపాయలు వరకు సామాన్య ప్రజల దగ్గర ముక్కుపిండి మరి బెల్టు షాపు యజమానులు వసూలు చేస్తున్నారు. ఇంత తతంగం నడిచిన ఎక్సైంజ్ అధికారులు పట్టించుకున్న దాఖలు లేవు. స్థానిక , ఎక్సేంజ్ పోలీసులు నెల నెల మామూలు వసూలు చేస్తున్నారు. లేదంటే కేసులు నమోదు చేస్తామని బెల్టు షాపుల దుకాణాల యజమానులకు బెదిరిస్తున్నారు. నారాయణఖేడ్ నియోజకవర్గంనాగల్ గిద్ద, మండలం, కరస్ గుత్తి వైన్స్ షాపు నుండి, నేరుగా బెల్ట్ షాపులకు మద్యం తరలిస్తారు. కరస్ గుత్తి వైన్స్ షాప్, నారాయణఖేడ్ పరిధిలోనికి వస్తుంది. ఈ వైన్ షాప్లో బెల్టు షాపు దందా జోరుగా సాగు తుంది. వైన్స్ దుకాణంలో కొత్త స్టాకు మాత్రమే కొత్త రేట్లు తెలంగాణ ప్రభుత్వం ప్రవేశపెట్టినప్పటికీ పాత బీర్లు తో పాటు మద్యాన్ని కొత్త ధర అమ్ముతున్నారు. ఇదేట్లా నీ వైన్ షాప్ అధికారులకు అడుగుతే ఇష్టముంటే తీసుకో లేకుంటే లేదని బెదిరిస్తున్నారు. పాత స్టాకు కొత్త ధర ఎందుకు తీసుకుంటున్నవంటే ఇష్టముంటే తీసుకో లేకుంటే లేదని వైన్




షాపు యజమానులు ఇష్టానుసారంగా బెదిరిస్తున్నారు. ఎక్సేంజ్ అధికారులకు ఇంత తెలిసినప్పుడు కూడా పట్టించుకోవడం లేదన్నారు. కొనసాగుతుంది. వైన్ షాపుల్లో బాల కార్మికులు పనిచేస్తున్న సందర్భాలు అనేక ఉన్నాయి. నారాయణఖేడ్ పట్టణం తో పాటు మండలాలలో ఎక్కడబడితే అక్కడ తాగినోళ్లకు తాగినంత గ్రామాలలో కోడి కూయక ముందే బెల్ట్ షాపులు తెరూసుకుంటున్నాయి. ఒకప్పుడు చాయి తాగే వ్యక్తులు దానికి బదులు మద్యం తాగుతున్నారు. మద్యం తాగి అనారోగ్యాలకు గురై యవ్వనం వయసులోని చిన్నబిన్నమవుతున్నారు. కుటుంబాలు రోడ్డున పడుతున్నాయి. ఇంత జరుగుతున్న అధికారులకు పట్టించుకున్న దాఖలు లేవు. మామూళ్ల మత్తులోనే ఎక్సైంజ్ అధికారులు ఉండడంతో మాకేమి భయం అంటూ బెల్టు షాప్ యజమానులు దర్జగ బెల్ట్ షాపులు నడుపుతున్నారు. బెల్ట్ షాపు యజమానులతో కుమ్మక్కై దందాజోరుగాకొనసాగిస్తున్నారు. గ్రామాలో మద్యం ఏరులై పారుతున్న పట్టించుకునే నాథుడే లేకపోయే, ప్రతిరోజు రోడ్డుపైన తాగి పడుతున్నారు. అయినా తాగిన మత్తులో ఏం జరుగుతుందో తెలియని పరిస్థితి ఏర్పడుతుంది. ఇప్పటికైనా జిల్లా అధికారులు స్పందించి బెల్ట్ షాపులను అరికట్టాలని, ప్రజలు కోరుతున్నారు.

# రెండు ప్రాణాలను కాపాడిన డాక్టర్ స్పందన

## చికెన్ ఫాక్స్ వచ్చిన గర్భిణీకి సాధారణ ప్రసవం...తల్లి బిడ్డ క్షేమం.

నివాస్ న్యూస్ ప్రతినిధి (పాల్వంచ):

మే 27 భద్రాచలం పట్టణంలోని జీవన్ వైద్యశాల డాక్టర్ చల్లగుల్ల స్పందన అరుదైన వైద్యం చేసి తల్లి బిడ్డలను ప్రాణాపాయం నుంచి కాపాడి అరుదైన రికార్డ్ ను డాక్టర్ స్పందన సృష్టించారు. వివరాలకు వెళ్తే విలీన మండలామైన వేలేరుపాడు తాట్కూరు గోమ్ము గ్రామానికి చెందిన తమ్మల్ల కృష్ణవేణి 8 నెలల గర్భిణీ. ఆమెకు చికెన్ ఫాక్స్ రావడంతో గతంలో భద్రాచలం పట్టణంలోని ఒక ప్రైవేట్ వైద్యశాలలో మొదటి కాన్పు సమయంలో ఆ మహిళ డాక్టర్ వద్ద ట్రీట్మెంట్ తీసుకుంది. రెండవసారి కూడా ఆ మహిళ డాక్టర్ వద్ద ఎనిమిది నెలలుగా ట్రీట్మెంట్ తీసుకుంటుండగా, కృష్ణవేణికి చికెన్ ఫాక్స్ సోకి, పురిటి నొప్పులు రావడంతో గత నాలుగు రోజుల క్రితం ట్రీట్మెంట్ కి వెళితే చికిత్స చేసేందుకు సదరు డాక్టర్ నిరాకరించారు. కృష్ణవేణిని చూడకుండానే వేరే వైద్యశాలకు వెళ్లాలని చెప్పడంతో, కృష్ణవేణి బంధువులు ప్రముఖ గైకాలజిస్ట్ చల్లగుండ్ల స్పందన ను సంప్రదించడం జరిగింది. కృష్ణవేణి ని పరీక్షించిన డాక్టర్ స్పందన కృష్ణవేణి తల్లిదండ్రులకు మొదటి కాన్పు పెద్ద ఆపరేషన్ కాబట్టి, 8 నెలల గర్భిణీకి చికెన్ ఫాక్స్ సోకడం వలన ఆపరేషన్ చేయటం ప్రమాదమని సూచించారు. ఆపరేషన్ చేస్తే తల్లి బిడ్డలకు ప్రమాదం అని వివరించడంతో, బంధువుల హామీ మేరకు డాక్టర్ స్పందన తన అనుభవానికి పెద్ద పరీక్ష అని భావించి,ఎలాగైనా తల్లి, బిడ్డ క్షేమంగా ఉండాలని, తీవ్రంగా కృషి చేసి కృష్ణవేణికి సాధారణ ప్రసవం చేసి తల్లి, బిడ్డ ప్రాణాలను కాపాడారు. మొదటి కాన్పు పెద్ద పెద్ద ఆపరేషన్ అయి ఉండి. రెండవసారి



చికెన్ ఫాక్స్ సోకిన గర్భిణీ మహిళకు చికిత్స చేయటమంటే పెద్ద సహెూపేత నిర్ణయం. ఏమైనా పొరపాటు జరిగితే తల్లి బిడ్డల ప్రాణాలకి ముప్పు వాటిల్లుతుందని నిపుణులు చెబుతున్నారు. అలాంటి క్లిష్ట సమయంలో డాక్టర్ స్పందన సాధారణ ప్రసవం చేసి రెండు నిండు ప్రాణాలను కాపాడటం పట్ల కుటుంబ సభ్యులు బంధువులు డాక్టర్ స్పందనకు కృతజ్ఞతలు తెలియజేశారు. గతంలో డాక్టర్ స్పందన సాధారణ ప్రసవాలు అధిక సంఖ్యలో చేసి ఉమ్మడి ఖమ్మం జిల్లా వ్యాప్తంగా రికార్డ్ సృష్టించారు.

# నిరుద్యోగులకు ఆశల దీపం !

## కమలాపుర పేపర్ మిల్లు పునరుద్ధరణకు ప్రభుత్వాలు కదలాలి
## చుంచు కుమార్ - ప్రజా ధర్మ పార్టీ రాష్ట్ర అధ్యక్షులు





ములుగు నివాస్ న్యూస్ మే 27

కమలాపుర పేపర్ మిల్లు పునరుద్ధరణ కోసం తక్షణమే చొరవ చూపాలని ప్రజా ధర్మ పార్టీ రాష్ట్ర అధ్యక్షుడు చుంచు కుమార్ ప్రభుత్వాలకు పునరుద్ధరణ పిలుపునిచ్చారు. తెలంగాణలో వేగంగా పెరుగుతున్న నిరుద్యోగితను తగ్గించేందుకు ప్రభుత్వం చిత్తశుద్ధితో వ్యవహరిస్తే, కమలాపుర పేపర్ మిల్లు వంటి అతిపెద్ద పారిశ్రామిక వనరులను జీవించేపరిస్థితిలోకి తీసుకురావాల్సిన అవసరం ఎంతైనా ఉందని ఆయన హితవు పలికారు. ప్రస్తుతం 600 ఎకరాల విస్తీర్ణంలో విస్తరించి ఉన్న మిల్లు స్థలాన్ని సందర్శించిన చుంచు కుమార్, అందులో ఉన్న మౌలిక సదుపాయాలను పరిశీలించి, ఇది సమర్థవంతమైన పునరుద్ధరణకు సన్నద్ధంగా ఉందని అభిప్రాయపడ్డారు. అలాంటి స్థలం, అద్భుతమైన పారిశ్రామిక వాతావరణం కలిగిన ప్రాంతం తెలంగాణాలో ఉండడం అరుదైన అదృష్టమని పేర్కొంటూ, దీనిని సద్వినియోగం చేసుకోవాలని ప్రభుత్వాలను ఆకళింపు చేసారు. ప్రజలు, ముఖ్యంగా యువత ఉద్యోగ కలల కోసం ఎదురు చూస్తున్న ఈ పరిస్థితుల్లో, కమలాపుర మిల్లు పునరుద్ధరణ అనేది ఒక సామాజిక బాధ్యతగా ప్రభుత్వాలు భావించాలని సూచించారు. నిరుద్యోగ సమస్యను ఒక రాజకీయ టూల్‌గా కాక, ఒక మానవతా బాధ్యతగా చూడాలని, అప్పుడు మాత్రమే ఈ రాష్ట్ర భవిష్యత్తు వెలుగులోకి వస్తుందని అన్నారు. కోర్టులో ఉన్న యాజమాన్యంతో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు చర్చలు జరిపి, పునరుద్ధరణ ప్రక్రియను వేగంగా ప్రారంభించాలని చుంచు కుమార్ విజ్ఞప్తి చేశారు. పేపర్ మిల్లు పునరుద్ధరణ జరగడం వలన వేలాది మంది కూలీలు, సాంకేతిక నిపుణులు, సాధారణ కార్మికులు ఉపాధిని పొందే అవకాశం కలుగుతుందని అభిప్రాయపడ్డారు. ఇది కేవలం ఉద్యోగాల విషయమే కాక, స్థానిక ఆర్థిక వ్యవస్థను పునరుజ్జీవింపజేసే శక్తి కలిగిన ప్రాజెక్ట్ అని స్పష్టం చేశారు. మొత్తంగా ఈ పునరుద్ధరణ ఒక ఉద్యమంగా మారి, ప్రభుత్వాలు తగిన చర్యలు తీసుకునే వరకు ప్రజల శబ్దం అణగిపోవద్దని పిలుపునిచ్చారు.

# యోగాతో సంపూర్ణ ఆరోగ్యం

నివాస్ న్యూస్ ప్రతినిధి

రేగిడి: యోగా సాధన ద్వారా సంపూర్ణ ఆరోగ్యం సాధ్యమని యోగా శిక్షకులు శ్రీమన్నారాయణ, ఎంపిడిఒ శ్యామల కుమారి, పిఒపి ఆర్‌డిఎ సత్యనారాయణ అన్నారు. ఉంగరాడ మెట్టలోని డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ గురుకుల పాఠశాలలో మంగళవారం నిర్వహించిన యోగా మహెూత్సవాల్లో భాగంగా వారు మాట్లాడుతూ, యోగ సాధన ద్వారా శరీరానికే కాకుండా మనస్సుకు కూడా ప్రశాంతత లభిస్తుందని తెలిపారు. ఈ సందర్భంగా విద్యార్థులు ఉత్సాహంగా పాల్గొని వివిధ ఆసనాలు చేశారు. యోగ సాధనను నిత్య జీవితంలో మలుచుకోవాలని, తద్వారా ఆరోగ్యంగా, చురుకుగా జీవించవచ్చని సూచించారు. ఈ కార్యక్రమంలో ఎంపిడిఒ కార్యాలయ ఎఒ నాగమణి, సిబ్బంది పాల్గొన్నారు. వేపాడ: వచ్చే నెల 21న అంతర్జాతీయ యోగాదినోత్సవాన్ని పురస్కరించుకుని మంగళవారం మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో యోగాసనాలు ప్రారంభించారు. ఎంపిడిఒ సూర్యనారాయణ సారథ్యంలో మండల విద్యా శాఖాధికారులు నాగభూషణ రావు, బాల భాస్కరరావులతో పాటు ఎంపిడిఒ ఆఫీసు సిబ్బంది, పంచాయతీ కార్యదర్శులు, వందలాది బాడంగి: యోగాతో సంపూర్ణ ఆరోగ్యాన్ని సొంతం చేసుకోవచ్చునని



ఎంపిడిఒ శంబంగి రామకృష్ణ అన్నారు. బాడంగిలో మంగళవారం యోగాంధ్ర కార్యక్రమం నిర్వహించారు. యోగాపై ప్రజలకు అవగాహన కల్పించేందుకు ర్యాలీ చేశారు. యోగాతో ఆరోగ్యంగా ఉండగలమని, ఆసనాలు వేసేందుకు ముందుకు రావాలని ఉద్యోగులు పిలుపినిచ్చారు.బొబ్బిలి: యోగాతో సంపూర్ణ ఆరోగ్యంగా ఉండగలమని టిపిఆర్ఒ మామిడి జగన్మోహనరావు, యోగా శిక్షకులు అన్నారు. స్థానిక పొట్టి శ్రీరాములు మున్సిపల్ పాఠశాలలో మంగళవారం యోగాంధ్ర నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ యోగాతో ఆరోగ్యంగా ఉండగలమని, యోగాపై ఆసక్తి చూపాలని ఉద్యోగులు, ప్రజలను కోరారు. కార్యక్రమంలో మున్సిపల్, సచివాలయ ఉద్యోగులు, అంగన్వాడీలు పాల్గొన్నారు.రామభద్రపురం: యోగాపై ప్రతి ఒక్కరికీ అవగాహన కల్పించాలని బొబ్బిలి డివిజన్ డిఎల్‌టిఒ కిరణ్ కుమార్ సూచించారు. మండల పరిషత్ కార్యాలయంలో మంగళవారం యోగాపై పంచాయతీ కార్యదర్శులు, డిజిటల్ అసిస్టెంట్లతో సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈ నెల 27 నుంచి 31 వరకు గ్రామాల్లో యోగాపై పోటీలు నిర్వహించాలన్నారు. జూన్ 2 నుంచి 7 వరకు మండల స్థాయిలో ఈ పోటీలు నిర్వహిస్తారని తెలిపారు. గ్రామంలో 9 మంది టిఒటిలను ఎంపిక చేసి వారి చేత శిక్షణా తరగతులు నిర్వహించాలని తెలిపారు. అనంతరం బైపాస్ రోడ్డులో భారీ ఎత్తున మానవహారం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఎంపిడిఒ రత్నం, ఇఒపిఆర్‌డి వెంకట రమణ, ఎపిఒ త్రినాధరావు, ఎపిఎం అన్నపూర్ణ పాల్గొన్నారు. స్థానిక జిల్లాపరిషత్ పాఠశాలలో యోగా కార్యక్రమం నిర్వహించారు.

# హెూటళ్ల నిర్వహణపై కొరవడిన పర్యవేక్షణ

నివాస్ న్యూస్ ప్రతినిధి

రామభద్రపురం : ఇటీవల ప్రజలు ఆహార, విహారాలకు అధిక ప్రాధాన్యత ఇస్తూ హెూటళ్లు, ఫాస్ట్, పార్సెల్, ఆర్డర్లు ఫుడ్‌లపై ఆధార పడుతున్నారు. దీన్ని హెూటళ్ల నిర్వాహకులు అవకాశంగా మలచుకొంటున్నారు. ఇష్టారాజ్యంగా వ్యవహరించి ప్రజల ఆరోగ్య నష్టాలకు కారకులవుతున్నారు. శుచి, శుభ్రతలకు తిలోదకాలు ఇచ్చి నాసిరకం, తక్కువ ధరకు దొరికే ఆహార పదార్థాలు, వంట నూనెలు వినియోగిస్తున్నారు. పశు సంవర్థక శాఖ అధికారులు ధృవీకరణ లేని మాంసాన్ని కొని వినియోగిస్తున్నారు. ఎక్కడా ధరల పట్టిక లేకుండా ఇష్టారాజ్యంగా దోపిడీ చేస్తున్నారు. బిల్లులు ఇవ్వకుండా ప్రభుత్వ ఆదాయానికి గండి కొడుతున్నారు. మండల వ్యాప్తంగా అల్పాహార, ఆహార హెూటళ్లు, దాబాలు వంటివి సుమారు వంద వరకు ఉన్నాయి. ఒక్క మండల కేంద్రంలో 50కి పైబడి వివిధ అల్పాహార, ఆహార హెూటళ్లు, దాబాలు ఉన్నాయి. ఏ ఒక్కచోటా ఐటం, ధర వివరాలు వంటివి ప్రదర్శించరు. కార్పొరేట్ స్థాయిలో ధరలు విధిస్తూ, పరిమిత స్థాయిలో మాత్రమే పదార్థాలు ఇస్తున్నారని వినియోగదారులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. తరచూ పర్యవేక్షణ, నిఘా ఉంచాల్సిన ఆహార భద్రతాధికారులు నెలలో ఒకసారైనా తనిఖీలు చేసిన దాఖలాలు లేవు. ప్రభుత్వ నిబంధనలు తుంగలో తొక్కి అడ్డదారుల్లో సంపాదనే ప్రధాన ధ్యేయంగా వినియోగదారునికి విక్రయ బిల్లులు ఇవ్వడం లేదు. వాణిజ్య పన్ను రూ.వేలల్లో, లక్షల్లో పంగనామాలు పెడుతున్నారు. వంటకు కమర్షియల్ సిలిండర్లు వినియోగించాల్సి ఉన్నప్పటికీ గ్యాస్ ఏజెన్సీలను మేనేజ్ చేసుకొని రాయితీ వంట గ్యాస్ సిలిండర్లు వినియోగిస్తున్నట్లు తెలుస్తోంది. రోజుకు ఎన్ని రైస్‌బ్యాగులు వినియోగించి ఎంతమందికి సరఫరా చేస్తున్నారో వంటి వివరాలు నమోదు కావు. ఇవన్నీ నమోదు చేస్తే రోజుకు ఎన్ని గ్యాస్ సిలిండర్లు వినియోగించారో? అందులో ఎన్ని కమర్షియల్ సిలిండర్లు కొనుగోలు చేశారో? వంటి వివరాలు తేటతెల్లం అవుతాయి. ఇక్కడ దేనికీ లెక్కా పత్రంఉండదు. ఆహార భద్రతా అధికారులు స్థానికంగా లేకపోయినా, స్థానికంగా ఉంటున్న రెవెన్యూ, పోలీసు శాఖల అధికారులు కూడా నిరంతర తనిఖీలు నిర్వహిస్తే కొంతవరకైనా వీరి దోపిడీకి అడ్డుకట్టు పడేది. మహానగరాలకు మించి ధరలుమండల కేంద్రంలో ఉన్న పెద్ద హెూటళ్లలో కూడా కనీస సౌకర్యాలు లేవు. టాయిలెట్స్, బేబీ ఫీడింగ్ రూమ్, పార్కింగ్ వంటివి లేకపోయినా ధరలు మాత్రం మహానగరాలకు మించి ఉన్నాయని వినియోగదారులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. కూరగాయల భోజనానికి వాటర్ బాటిల్‌తో కలిపి రూ.150 వసూలు చేస్తున్నారు.

# అమరేశ్వరాలయంలో కొలువైయున్న సుబ్రహ్మణ్య స్వామికి ప్రత్యేక పూజలు



అమరావతి నివాస్ న్యూస్ ప్రతినిధి అమరావతి పావన కృష్ణా నది తీరాన పంచారామ క్షేత్రమైన శ్రీ బాల చాముండికా సమేత అమరేశ్వర స్వామి దేవస్థానం లో ఉపాలయమైన శ్రీ సుబ్రహ్మణ్య స్వామి దేవస్థానం లో మంగళవారం స్వామివారికి ఆలయ అర్చకులు స్వామివారికి అత్యంత వైభవంగా పంచామృత అభిషేకాలు జరిపిన అనంతరం విశేషాలంకరణ చేసి భక్తులకు దర్శనం భాగ్యం కల్పించారు శ్రీ బాల చాముండేకా సమేత శ్రీ అమరేశ్వర స్వామి దేవస్థానం సహాయ కమిషనర్ కుమారి రేఖ భక్తులకు ఎలాంటి అసౌకర్యాలు కలగకుండా చూసి వచ్చిన భక్తులకు తీర్థ ప్రసాదాలు అందజేశారు

# అమరేశ్వరాలయంలో కొలువైయున్న ప్రసన్నాంజనేయ స్వామికి ప్రత్యేక పూజలు



అమరావతి నివాస్ న్యూస్ ప్రతినిధి అమరావతి పావన కృష్ణానది తీరాన పంచారామ క్షేత్రమైన శ్రీ బాల చాముండికా సమేత అమరేశ్వర స్వామి దేవస్థానం లో ఉపాలయమైన శ్రీ ప్రసన్నాంజనేయ స్వామి దేవస్థానం లో మంగళవారం స్వామివారికి ఆలయ అర్చకులు స్వామివారికి అత్యంత వైభవంగా పంచామృత అభిషేకాలు జరిపిన అనంతరం విశేషాలంకరణ చేసి భక్తులకు దర్శనం భాగ్యం కల్పించారు శ్రీ బాల చాముండి సమేత శ్రీ అమరేశ్వర స్వామి దేవస్థానం సహాయ కమిషనర్ కుమారి రేఖ భక్తులకు ఎలాంటి అసౌకర్యాలు కలగకుండా చూసి వచ్చిన భక్తులకు తీర్థ ప్రసాదాలు ప్రసాదాలు అందజేశారు

# కాకాణి కుటుంబ సభ్యులకు పరామర్శ



నెల్లూరు నివాస్ న్యూస్ ప్రతినిధి మే 27 శ్రీ పొట్టి శ్రీరాములు నెల్లూరు జిల్లా నెల్లూరు డైకస్ రోడ్ లో ఉన్న కాకాణి గోవర్ధన్ రెడ్డి నివాసంలో మాజీమంత్రి కారుమూరి నాగేశ్వరరావు తో కలిసివైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ నెల్లూరు సిటీ ఇంచార్జ్ ఎమ్మెల్సీ పర్వతరెడ్డి చంద్రశేఖర్ రెడ్డి కాకాని గోవర్ధన్ రెడ్డి కుటుంబ సభ్యులను కలిసి పరామర్శించారు. కాకాణి గోవర్ధన్ రెడ్డి పై ప్రభుత్వం పెట్టిన అక్రమకేసునిలవదని వారు కడిగిన ముత్యంలా బయటికి వస్తారని ధైర్యంగా ఉ ఒడాలని వారు కుటుంబ సభ్యులకు సూచించారు కాకాని గోవర్ధన్ రెడ్డి వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ అన్ని విధాల అండగా ఉంటుందని భరోసానిచ్చారు

# విజ్ఞానం వెలికి తియ్యాలంటే పుస్తక పఠనంతోనే సాధ్యం.



చీరాల నివాస్ న్యూస్ ప్రతినిధి విద్యార్థులలో దాగున్న నిగూఢ విజ్ఞానం వెలికి తియ్యాలంటే పుస్తక పఠనం ద్వారానే సాధ్యమని చీరాల శాఖ గ్రంథ పాలకురాలు ధనమ్మ అన్నారు. మంగళవారం చీరాల శాఖ గ్రంథాలయంలో వేసవి శిక్షణా తరగతులు నిర్వహించారు... ఈ కార్యక్రమంలో గ్రంథ పాలకురాలు దనమ్మ మాట్లాడుతూ పుస్తక పఠనం ద్వారా విద్యార్థులలో విజ్ఞానం పెరుగుతుందని నేటి విద్యార్థులకు గ్రంథాలయాలకు తల్లిదండ్రులు అలవాటు చేయాలన్నారు.. నేటి ఆధునిక సమాజంలో విద్యార్థులు చారవానిలకు అలవాటు పడి జ్ఞానాన్ని వృద్ధి చేసుకోవట్లేదని తల్లి దండ్రులు వేసవి శిక్షణా తరగతులను సద్వినియోగం చేసుకొని పిల్లలను గ్రంథాలయాలకు అలవాటు చెయ్యాలని అన్నారు.. నేటి శిక్షణ తరగతులలో భాగంగా విద్యార్థులచే జాతీయ నాయకుల జీవిత చరిత్రలు చదివించి మరల పిల్లలకు ఆయా కథలు చెప్పించడం జరిగిందని దీనివలన విద్యార్థులలో జ్ఞాపకశక్తి,పెరుగుతుందని అన్నారు. అనంతరం విద్యార్థులకు ఆటల పోటీలు నిర్వహించామని తెలిపారు. ఈ కార్యక్రమంలో రూపాదేవి తదితరులు పాల్గొన్నారు...

# తాగు నీరు అందలేదని సిపిఐ ఆధ్వర్యంలో గ్రామ ప్రజలు రాస్తారోకో



వరదయ్యపాలెం నివాస్ న్యూస్ ప్రతినిధి తిరుపతి జిల్లా సత్యవేడు నియోజకవర్గం వరదయ్యపా'లెం మండల కేంద్రంలో 20 రోజులుగా పంచాయతీ వారి సరఫరా చేసే తాగునీరు అందలేదని గ్రామ ప్రజలు సిపిఐ ఆధ్వర్యంలో వరదయ్యపాలెం బస్టాండ్ వద్ద రాస్తారోకో నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా గ్రామ ప్రజలు మాట్లాడుతూ శ్రీ సిటీ కి గ్యాస్ మరియు నీరు సరఫరా చేసేందుకు రోడ్డుకు ఇరువైపులా పైప్ లైన్ నిర్మాణం జరుగుతున్న సందర్భంగా పంచాయతీ నీటి పైపులు తెగిపోవడం వల్ల ప్రజలు తీవ్రమైన ఇబ్బందులు ఎదుర్కొంటున్నామని అనేకసార్లు పంచాయతీ సెక్రెటరీ విన్నవించిన నిర్లక్ష్యంగా వ్యవహరిస్తూ ప్రజలు పడుతున్న అవస్థలు పట్టించుకోలేదని వారు ఆరోపించారు.

గుంతలు తీసేసి కాంట్రాక్టర్లు పని ఆపేసి నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారని అడిగితే మీ పంచాయతీ సెక్రెటరీ తో మాట్లాడకుండానే సమాధానం చెబుతున్నారు వరదయ్యపాలెం పంచాయతీ కార్యదర్శి కాంట్రాక్టర్స్ గుత్తేదారు తో కొమ్మక్కై ప్రజలకు తీవ్ర ఇబ్బందులు కలిగిస్తున్నారని పై అధికారులు వెంటనే జోక్యం చేసుకొని ఈ సమస్యను పరిష్కారం చేయాలని ప్రజలు కోరారు ఈ సందర్భంగా భారత కమ్యూనిస్టు పార్టీ సిపిఐ సత్యవేడు నియోజకవర్గం కార్యదర్శి ఆంభాకం చిన్ని రాజ్ మాట్లాడుతూ ఏజీ పి ప్రత%శీ% అనే పేరుతో ఉన్న కంపెనీ ఈ కాంట్రాక్టర్ ని దక్కించుకొని పనులు చేస్తున్నదని జనావాసాల మధ్య పని చేసేటప్పుడు యుద్ధ ప్రాతిపదిక మీద చేయాల్సి ఉందని అయితే వరదయ్యపాలెం మండలంలో ఉన్న అధికార యంత్రాగం మొత్తాన్ని లోబర్చుకుని పనులు జాపిం చేయడం వల్ల నీటి సమస్య. ట్రాఫిక్ సమస్య ఏర్పడిందని ఈ సమస్యను పరిష్కరించడంలో అధికార యంత్రాంగం ఉద్దేశపూర్వకంగానే నిర్లక్ష్యం వహిస్తా ఉందని ఆయన ఆరోపించారు రోజుల తరబడి నీరు అందుబాటులో లేకుండా పిల్లలు పెద్దలు స్కూళ్లకు ఉద్యోగాలకు వెళ్ళవలసిన వారు తీవ్రమైన ఇబ్బందులు పడుతూ ఉంటే ఎన్నిసార్లు పంచాయతీ కార్యదర్శులు తీసుకెళ్లిన పట్టించుకున్న పాపాన పోలేదని ఈ విషయమై ఉన్నతాధికారులు విచారణ చేపట్టాలని ఆయన డిమాండ్ చేశారు మండల కేంద్రంలో రోడ్డుకి ఇరువైపులున షాపులు వెల్డింగ్ షాపులు కిరాణా కుట్లు 20 రోజులుగా నడుపుకోలేక తినే తిండిలో కూడా దుమ్ము ధూళి చేరి ఈ ప్రాంతంలో నివాసాలు ఉండలేని పరిస్థితి ఏర్పడిన అధికార యంత్రాంగం ఏమాత్రం స్పందించకుండా ఉందంటే కాంట్రాక్ట్ దారుడుతో ఏ మేరకు లాలుచిబడ్డారో అర్థం అవుతుంది ప్రజల యొక్క కట్టే పన్నులతో జీతాలు తీసుకుంటున్న ప్రభుత్వ అధికారులు ప్రజల సమస్యలు పట్టించుకోకపోవడం చాలా దుర్మార్గం చర్యని ఆయన ఖండించారు వెంటనే ప్రజలకు నీరు అందేటట్టు చూడాలని చిన్ని రాజ్ ఆయన డిమాండ్ చేశారు అలాగే ప్రజల పట్ల అన్యాయంగా ప్రవర్తిస్తున్న వరదయ్యపాలెం మండల ప్రభుత్వ యంత్రాంగంపై విచారణ జరిపి చర్యలు తీసుకోవాలని ఆయన డిమాండ్ చేశారు. రాస్తారోకో చేస్తున్న ప్రజల వద్దకు పంచాయతీ కార్యదర్శి బసిరెడ్డి పోలీసు యంత్రాంగం వచ్చి త్వరితగతిన నీరు అందిస్తామని హామీ ఇవ్వడంతో రాస్తారోకో విరమించడం జరిగింది . ఈ కార్యక్రమంలో ఏఐటియుసి నాయకులు. చంద్ర. ముల్లంగి శ్రీను సైదు బాబు. సిద్ధిక్ బాషా.బుర్ర సుధాకర్ శెట్టి గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

# కాణిపాకం విగ్నేశ్వర సేవలో వీరి చలపతిరావు దంపతులు



కొడవలూరు నివాస్ న్యూస్ ప్రతినిధి మే 27 శ్రీ పొట్టి శ్రీరాములు నెల్లూరు జిల్లా కోవూరు నియోజకవర్గం రాజుపాలెం గ్రామమునకు చెందిన వీరి చలపతిరావు కుటుంబ సభ్యులు చిత్తూరు జిల్లాలో ఉన్న కాణిపాకం లోని స్వయంభూ వరసిద్ధి వినాయక స్వామి దేవస్థానం లో ప్రత్యేక పూజలు నిర్వహించినారు ఇటీవల ఐ ఐ ఎం (ఇండియన్ ఇన్స్టిట్యూట్ అఫ్ మానేజ్మెంట్) లో పోస్ట్ గ్రాడ్యుయేషన్ సీట్ సాధించిన తమ కుమార్తె వీరి చరణి పేరిట 3 లక్షల రూపాయలు గోసంరక్షణ ( గోశాల) కొరకు విరాళం దేవస్థానంఈ ఓ పెంచలకిషోర్ కి అందచేసి మొక్కు చెల్లించుకునారు అనంతరం ఆ విఘ్నేశ్వరుడిని దర్శించుకున్న వీరి చలపతిరావు దంపతులు

# ఉమ్మడి చిత్తూరు జిల్లా వైఎస్ఆర్సిపి పార్టీ అధ్యక్షులు భూమన కరుణాకర్ రెడ్డి ఎంపి మిథున్ రెడ్డి ని సత్యవేడు నియోజకవర్గ సమన్వయకర్త నూకతోటి రాజేష్ ని బీరేంద్ర రాజుని మర్యాదపూర్వకంగా కలిసిన ఉమ్మడి చిత్తూరు తిరుపతి జిల్లా ఆర్గనైజేషనల్ సెక్రటరీ ఎంటెక్ బాబు



వరదయ్యపాలెం నివాస్ న్యూస్ ప్రతినిధి మంగళవారం తిరుపతి లో ఉమ్మడి చిత్తూరు జిల్లా వైఎస్ఆర్సిపి పార్టీ అధ్యక్షులు భూమన కరుణాకర్ రెడ్డి ని రాజంపేట ఎంపీ మిథున్ రెడ్డి ని సత్యవేడు నియోజకవర్గ సమన్వయకర్త నూకతోటి రాజేష్ ని బీరేంద్ర రాజు ని మర్యాదపూర్వకంగా కలిసి నాపై నమ్మకం ఉంచి ఉమ్మడి చిత్తూరు తిరుపతి జిల్లా ఆర్గనైజేషనల్ సెక్రటరీగా అకాశం కల్పించినందుకు వారికి హృదయపూర్వక శుభాకాంక్షలు తెలుపారు. వరదయ్యపాలెం మండలం వైఎస్ఆర్సిపి అధ్యక్షులు నాయుడు దయాకర్ రెడ్డి సమక్షంలో మర్యాదపూర్వకంగా కలిసి దుశాలువాతో పార్టీ పెద్దలను సత్కరించడం జరిగింది. అందులో భాగంగా పార్టీ పెద్దలందరూ ఎంటెక్ బాబును ఆశీర్వదించి పార్టీని సత్యవేడు నియోజకవర్గం లో బలోపేతం చేసి నూక తోటి రాజేష్ ని అఖండ మెజారిటీతో గెలిపించాలని తెలిపారుఈ సందర్భంగా ఎంటెక్ బాబు మాట్లాడుతూ ఇప్పటినుండి సత్యవేడు నియోజకవర్గంలో ఏడు మండలాల్లో నా వంతు పార్టీ కోసం కృషి చేసి నియోజకవర్గంలో రాజేష్ అన్న ని అఖండ మెజారిటీతో గెలిపించేందుకు అహర్నిశలు కృషి చేస్తానని పార్టీ పెద్దల ముందు తెలిపారు ఈ కార్యక్రమంలో వరదయ్యపాలెం మండలానికి నూతనంగా ఎంపికైన వైస్ ప్రెసిడెంట్ ఎం గిరిప్రసాద్, వైఎస్ఆర్సిపి పార్టీ సీనియర్ నాయకులు రెడ్డి ప్రసాద్, సత్యవేడు నియోజకవర్గ ప్రచార కర్త శివ యాదవ్ వరదయ్య పాలెం మండల నూతన కార్యదర్శి తుమ్మ దినేష్, రాచర్ల గ్రామానికి చెందిన శ్యామ్, శివ, బ్రైట్, తదితరులు పాల్గొన్నారు

# మున్సిపల్ కమిషనర్ తో మోడరన్ అధినేత డాక్టర్ లయన్ జి. వి. రావు మర్యాదపూర్వక భేటీ



అమలాపురంనివాస్ న్యూస్ ప్రతినిధి :మే 27 :రామచంద్రపురం పట్టణం నూతన మునిసిపల్ కమీషనర్ గా భాధ్యతలు స్వీకరించిన కె.వెంకట రాజా రాజేశ్వరరాజుతో మోడరన్ విద్యాసంస్థల అధినేత డాక్టర్ లయన్ జి.వి.రావు మంగళవారం ఆత్మీయంగా భేటీ అయ్యారు. ఈ సందర్భంగా నూతన మునిసిపల్ కమీషనర్ గత నాలుగున్నర దశాబ్దాలుగా గ్రామీణ ప్రాంత విద్యార్థులకు ఉన్నత చదువులు అందజేయడమే కాకుండా, సుమారు లక్ష మంది విద్యార్థులను మోడరన్ విద్యాసంస్థల ద్వారా డాక్టర్ జి. వి. రావు విజేతలుగా తీర్చిదిద్దిన వైనాన్ని ఆసక్తిగా అడిగి తెలుసుకున్నారు.అనంతరం మునిసిపల్ కమీషనర్ స్పందిస్తూ... గ్రామీణ ప్రాంతాల్లో విద్యా వ్యాప్తికి, ప్రత్యేకించి బాలికల విద్యను ప్రోత్సాహిస్తూ,తన వంతు కృషి చేస్తున్న మోడరన్ అధినేత జి.వి.రావు అభినందనీయులని పేర్కొన్నారు.ఈ సందర్భంగా ప్రభుత్వం చేపట్టిన యోగాంధ్ర కార్యక్రమంలో చురుకైన పాత్ర పోషించాలని జి. వి. రావు కి మునిసిపల్ కమిషనర్ ఆత్మీయంగా ఆహ్వానం పలికారు. జి. వి. రావు స్పందిస్తూ సన్నద్ధత వ్యక్తం చేసారు.అనంతరం నూతన మునిసిపల్ కమీషనర్ ని జి. వి. రావు ఆత్మీయంగా సత్కరించి వెంకటేశ్వరస్వామి ప్రతిమను అందజేసారు. కార్యక్రమంలో మోడరన్ సిబ్బంది పాల్గొన్నారు.

# జనకళ్యాణ్ వెల్ఫేర్ సొసైటీ అమలాపురం , అమలాపురం ఐసీటీసీ సెంటర్ పర్యవేక్షణ లో పి. గన్నవరం మార్కెట్ ఏరియా లో హెచ్ ఐ వి / ఎయిడ్స్ పై కళాజాత ప్రోగ్రాము



అమలాపురంనివాస్ న్యూస్ ప్రతినిధి ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఎయిడ్స్ నియంత్రణ సంస్థ తాడేపల్లి గుంటూరు వారి ఆదేశాల మేరకు జిల్లా ఎయిడ్స్ నివారణ మరియు నియంత్రణ సంస్థ డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లా వారు సంయుక్తంగా తేదీ 12-05-2025 నుండి 30-05-2025 వరకు వీధి నాటకము ద్వారా హెచ్ఐవి ఎయిడ్స్ పై అవగాహన చేయుట కొరకు కళాజాత బృందంతో ఈ కార్యక్రమాన్ని డాక్టర్ సిహెచ్ వి భరత లక్ష్మి , జిల్లా లెప్రసి ఎయిడ్స్ మరియు టీబీ అధికారి ఆదేశాల మేరకు ఈరోజు రాంబాబు కళాజాత బృందం వారిచే మండపేట బస్టాండ్ ఏరియా లో వీధి నాటకం రూపంలో కళాజాత కార్యక్రమం నిర్వహించడం జరిగింది.ఈ కళాజాత వీధి నాటక ద్వారా హెచ్ఐవి ఎలా వ్యాప్తి చెందుతుంది , ఎలా వ్యాప్తి చెందదు , హెచ్ఐవి /ఎయిడ్స్ రాకుండా ఎటువంటి జాగ్రత్తలు తీసుకోవాలి హెచ్ఐవి/ఎయిడ్స్ వ్యాధిగ్రస్తులు పట్ల వివక్షత చిన్న చూపు లేకుండా సమాజంలో వారితో కలిసి ఎలా జీవించాలి, హెచ్ఐవి/ఎయిడ్స్ క్షయ వ్యాధి సంబంధించి, సుఖ వ్యాధులు మరియు చికిత్స గురించి, కండోము యొక్క ఉపయోగం గురించి, హెచ్ఐవి/ఎయిడ్స్ ఉన్నయెడల ఏఆర్ టి మందులు ఎలా వాడాలి అనే దానిపై ప్రజల్లో అవగాహన కల్పించే నిమిత్తం ఈ కళాజాత ప్రోగ్రాంని ప్రారంభించడం జరిగింది. ఈ కళాజాత ప్రోగ్రాం ఎక్కువ ప్రజలు ఉన్నటువంటి ప్రదేశాలలో మార్కెట్ ఏరియాలో, రవాణా సౌకర్యము రద్దీగున్న ప్రదేశాలలో హెచ్ఐవి/ఎయిడ్స్ వ్యాధి ప్రభావితం ఉన్నటువంటి గ్రామాలలో ఈ వీధి నాటకము ద్వారా హెచ్ఐవి ఎయిడ్స్ పై పూర్తి అవగాహన కల్పించే నిమిత్తం ఈ కార్యక్రమాన్ని జిల్లా వ్యాప్తంగా జరుగుతుందని జిల్లా లెప్రసీ ఎయిడ్స్ అండ్ టీవీ అధికారి తెలియజేశారు.ఈ కార్యక్రమంలో, ఐసిటిసి పి. చంద్రశేఖర్ కమ్యూనిటీ హెల్త్ సెంటర్ జనకళ్యాణ్ వెల్ఫేర్ సొసైటీ సంస్థ ప్రాజెక్ట్ మేనేజర్ జి. శ్రీను,ఔట్రీచ్ స్టాఫ్ ఎం. జ్యోతి పీర్ ఎడ్యుకేటర్స్ రామలక్ష్మి గవర్నమెంట్ హాస్పిటల్ సిబ్బంది ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

# జర్నలిస్టులపై కక్ష సాధింపు చర్యలు తగదు నెల్లూరు జర్నలిస్ట్ జె ఏ సి



నెల్లూరు నివాస్ న్యూస్ ప్రతినిధి మే 27 శ్రీ పొట్టి శ్రీరాములు నెల్లూరు జిల్లా కావలి నియోజకవర్గం కావలి లో జర్నలిస్టుల పై అక్రమ కేసులు పై విచారణ చేసి న్యాయం చేయాలని జిల్లా జేసీ కార్తీక్ కు వినతిపత్రం సమర్పించిన జే ఏ సి ఈ రోజు అనగా ( 27-05-2025) నెల్లూరు జిల్లా జర్నలిస్ట్ జేఏసీ ఆద్వర్యం లో జిల్లా జాయింట్ కలెక్టర్ కార్తీక్ ను కలిసిన జర్నలిస్టు లు ఉమ్మడి నెల్లూరు జిల్లాలో జర్నలిస్టులపై కక్ష సాధింపు చర్యలు అంతకంతకు పెరిగిపోతున్నాయని,కావలి పట్టణం లో 2020 వ సంవత్సరం లో అమృత పైలాన్ ధ్వంసం కేసు రీ ఓపెన్ చేసి ఆ ఘటనకు సంబంధం లేని 7మంది జర్నలిస్ట్ లపై హత్యాయత్నం కేసులు నమోదు చేసి వారిలో నలుగురిని అరెస్ట్ చేసి రిమాండ్ కు పంపారు,జర్నలిస్ట్ లు సమాజ హితం కోసం సమాజం లో జరిగే సమస్యలు పరిష్కారం కోసం ప్రజలకు ప్రభుత్వానికి వారధిగా ఉండే ఒక విభాగం,ఇలాంటి జర్నలిస్ట్ వ్యవస్త పై దాడులు చేయడం,దౌర్జన్యాలు,అరెస్ట్ లు చేయడం బాధాకరం,కావలిలో జరిగిన ఈ సంఘటన పై విచారణ చేసి జర్నలిస్ట్ లకు న్యాయం చేయగలరని అలాగే ప్రభుత్వం దృష్టికి కూడా తీసుకెళ్లి ఇలాంటి ఘటనలు పునరావృతం కాకుండా చేయగలరని నెల్లూరు జిల్లా జాయింట్ కలెక్టర్ కు జర్నలిస్ట్ జేఏసీ సభ్యులు వినతి పత్రం సమర్పించారు

# గుండెపోటుతో ఏఆర్ఎస్ఐ మృతి



ఏలూరు నివాస్ న్యూస్ ప్రతినిధి గుండెపోటుతో ఏ ఆర్ ఎస్ ఐ మృతి చెందిన ఘటన ఏలూరు ప్రభుత్వ ఆసుపత్రిలో మంగళవారం ఉదయం చోటుచేసుకుంది. గొల్ల శ్రీను కొండలరావు ఏలూరు ఏఆర్ యూనిట్లో ఏ ఆర్ ఎస్ఐగా పనిచేస్తున్నారు. మంగళవారం ఆరు గంటల సమయంలో అనారోగ్యంగా ఉందని కుటుంబ సభ్యులు ఏలూరు జిల్లా కేంద్ర ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. ఆసుపత్రిలో హఠాత్తుగా కార్డియాక్ అరెస్టు కావడంతో ఆయన అక్కడికక్కడే కుప్పకూలి మృతి చెందారు. తోటి సిబ్బంది ఆయన అభివృద్ధి పట్ల తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు.

# ఆర్గానిక్ ప్రొడక్ట్స్ ద్వారా మంచి పోషక విలువలు నాణ్యమైన ఉత్పత్తులు సాధ్యం





రాజమహేంద్రవరం.నివాస్ న్యూస్ ప్రతినిధి **మే 27:**ప్రకృతి వ్యవసాయ సాగు విస్తీర్ణం పెంచడం తద్వారా ఆర్గానిక్ ప్రొడక్ట్స్ ద్వారా మంచి నాణ్యమైన ఉత్పత్తులు రైతులు సాధించాలని ఏపీ ఈ డి ఏ, అగ్రికల్చర్ ప్రాసెసింగ్ ఫుడ్ ప్రొడక్ట్స్ మరియు ఎక్స్పోర్ట్స్ డెవలప్మెంట్ అథారిటీ, బిజినెస్ డెవలప్మెంట్ మేనేజర్ బి.అశోక్ కుమార్ అన్నారు. మంగళవారం స్థానిక జిల్లా కలెక్టర్ సమావేశ మందిరంలో ఉద్యానవన , ఏపీఎంఐపీ ల ఆధ్వర్యంలో ఎఫ్ బి వో లకు, రైతులకు అవగాహన సదస్సును నిర్వహించారు. ఈ సందర్భంగా అశోక్ మాట్లాడుతూ అగ్రికల్చర్ మరియు హార్టికల్చర్ ఉత్పత్తులను ఎగుమతులు చేసేటప్పుడు ఎదుర్కొనే సమస్య లు గురించి వాటిని అధిగమించడానికి చేపట్టవలసిన వివిధ ప్రాయోజిత విధి విధానాలపై రైతులకు అవగాహనా కల్పించడం కోసం ఈ కార్యక్రమం ఏర్పాటు చెయ్యడం జరిగిందన్నారు. రాష్ట్ర ప్రభుత్వ ఆలోచన లో భాగంగా , అందుకు అనుగుణంగా ఏపీ ఈ డి ఏ నుంచి రైతులకు ప్రతి జిల్లాలోనూ అవగాహనా కార్యక్రమం చేపట్టినట్లు తెలిపారు. అదే విధంగా ఎగుమతులు వ్యాపారంలో ఏ విధంగా వ్యవహరించాలి, నాణ్యత ప్రమాణాలు అనుసరించి ఎక్స్పోర్ట్ రంగం పై పూర్తి స్థాయిలో అవగాహనా కల్పిస్తున్నామని అన్నారు. ఆహార ఉత్పత్తుల అధిక దిగుబడులు సాధించేలా రసాయన (కెమికల్స్) పదార్థాలు అధికంగా వాడకం వల్ల నాణ్యత ప్రమాణాలు పరీక్ష లు చేపట్టే సందర్భంలో పలు ఇబ్బందులు ఎదురవుతున్నాయన్నారు. వాటిని అధిగమించడానికి ప్రకృతి వ్యవసాయ సాగు (ఆర్గానిక్ ప్రొడక్ట్స్) ఉత్పత్తులు ద్వారా మంచి నాణ్యమైన పంటలు అందించ వచ్చని అన్నారు. ఫార్మర్ ప్రొడ్యూస్ ఆర్గనైజేషన్ ని APEDA లో రిజిస్ట్రేషన్ చేసుకోవడం ద్వారా వేరే దేశాలకి మార్కెటింగ్ సౌకర్యం కల్పిస్తామన్నారు.అదే విధంగా ఆర్థికంగా కూడా తగిన చేయూత నివ్వడం జరుగుతోందనీ తెలిపారు. ఈ శిక్షణా కార్యక్రమంలో పలు రకాల పండ్లు, పూలు ఉత్పత్తుల విషయంలో రైతులకు అవగాహనా కల్పించారు. మామిడి లో ఎన్ని రకాలు ఎగుమతి చెయ్యావొచ్చో అనే విషయాలను వివరించారు. జిల్లా ఉద్యాన శాఖ అధికారి బి సుజాత కుమారి మాట్లాడుతూ ఉద్యాన రైతులు అందరూ వారు సాగు చేసే ఉద్యాన పంటలను ఎగుమతులు చేసే విధానా లను అవగాహనా చేసుకుని నాణ్యమైన విలువైన పంట ఉత్పత్తులను అందించే విధంగా కృషి చేయాలనీ రైతులందరకి తెలియజేసారు. కెమికల్స్ ద్వారా ఆహార పదార్థాలు నిల్వ సామర్థ్యం తగ్గిపోవడమే కాకుండా ఆరోగ్య సమస్యలు ఎక్కువగా వస్తున్నాయన్నారు. అందువల్ల రైతులు అందరు కూడా ఆర్గానిక్ ఫార్మింగ్ ప్రకృతి వ్యవసాయ విధానాన్ని అనుసరించి మంచి ఆహార పదార్థాలని అందించాలని అన్నారు. ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి జిల్లా వ్యవసాయ శాఖ అధికారి ఎస్. మాధవరావు మాట్లాడుతూ రైతులందరు కూడా(ఫార్మర్ ప్రొడ్యూసింగ్ ఆర్గనైజేషన్ ) ద్వారా గవర్నమెంట్ నుంచి వచ్చే సబ్సిడీ లు అందుకుంటు క్వాలిటీ ప్రొడక్ట్స్ ని అందించే విధంగా కృషి చేయాలనీ సూచిం చారు..ఆర్గానిక్ ఫార్మింగ్ ద్వారా నాణ్యమైన ఉత్పత్తులు అందించే FPO లకు మంచి గుర్తింపు వచ్చే విధంగా చర్యలు తీసుకుంటామని తెలియ చేశారు. జిల్లా మైక్రో ఇరిగేషన్ ఆఫీసర్ ఏ .దుర్గేష్ మాట్లాడుతూ రాష్ట్రంలో ఉద్యానవన పంటల ద్వా రా వచ్చే ఉత్పత్తులు ఎక్కువగా ఉంటాయన్నారు.వాటిని ఎగుమతి చేయడానికి అనుగుణం గా రైతులు నాణ్యమైన ఉత్పత్తులను అందించాలని అన్నారు.జిల్లాలో కడియం మండలంలో ఉన్న నర్సరీలలో మొక్కలు,పూల మొక్కలు ,పూలు ఉత్పత్తులను జాతీయ అంతర్జాతీయ స్థాయిలో ఎగుమతి చేయడం వల్ల మన తూర్పు గోదావరి జిల్లాకు మంచి గుర్తింపు వచ్చిందని అన్నారు. అదే విధంగా రైతులందరు నాణ్యమైన పంట ఉత్పత్తులను అందించాలని అన్నారు. ఈ సమావేశంలో జిల్లా వ్యవసాయ శాఖ అధికారి యస్. మాధవరావు , జిల్లా ఉద్యాన అధికారి బి సుజాత కుమారి, జిల్లా మైక్రో ఇరిగేషన్ ఆఫీసర్ ఏ.దుర్గేష్ ,ఆర్గానిక్ ఫార్మింగ్ జిల్లా ప్రాజెక్ట్ మేనేజర్ తాతరావు, సమన్వయంతో రైతులతో ఒక రోజు శిక్షణా కార్యక్రమాన్ని నిర్వహించడం జరిగింది.

## ఆత్మహత్య చేసుకున్న కౌలు రైతుని ఆదుకోవాలి

జామి : జామి గ్రామానికి చెందిన కౌలు రైతు గొర్లి ఎర్ని నాయుడు మృతిని ప్రభుత్వం కౌలు రైతు ఆత్మహత్యగా నమోదు చేసి, అప్పుల ఊబిలో కూరుకు పోయిన రైతు కుటుంబాన్ని ఆదుకోవాలని జిల్లా రైతు సంఘం నాయకులు బుద్ధరాజు రాంబాబు ప్రభుత్వాన్ని కోరారు. మంగళవారం జామి గ్రామంలో మృతిని కుటుంబాన్ని పరామర్శించి, వారికి ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు. ఈ సందర్భంగా రాంబాబు మాట్లాడుతూ, కౌలు రైతు కుటుంబానికి ప్రభుత్వం రూ.25 లక్షలు ఆర్థిక సాయం ప్రకటించి, అప్పులు ఊబిలో ఉన్న కుటుంబాన్ని ఆదుకోవాలని డిమాండ్ చేశారు. ఎర్నాయుడు 70 సెంట్లు సొంత భూమి, 4 ఎకరాలు కౌలుకి వ్యవసాయం చేస్తున్నాడని అన్నారు. సుమారుగా రూ. 15 లక్షల వరకు అప్పుల్లో కూరుకుపోయాడన్నారు. సొంత భూమి ఉన్నా, అగ్రహారం కావడంతో ప్రయివేటు అప్పులు బారిన పడాల్సి వస్తుందన్నారు. ప్రభుత్వాలు మారుతున్నా అగ్రహారం భూ సమస్య పరిస్కారం కాకపోవడం వల్ల, అనేక రైతులు నానా ఇబ్బందులు పడుతున్న విషయాన్ని అధికారులు గమనించాలని విజ్ఞప్తి చేశారు. ఒక పక్క ఇద్దరి పిల్లల చదువులు, మరోవైపు తల్లి సీతమ్మ పక్షవాతంతో బాధపడదం, వీటన్నింటి మించి వ్యవసాయం గిట్టుబాటు కాకపోవడం అన్ని కలగలిపి ఎర్నాయుడు ఆత్మహత్యకు కారణం అయ్యిందని, కాబట్టి ప్రభుత్వమే ఆ కుటుంబాన్ని ఆదుకునే విదంగా ఆర్థిక సాయం అందించాలని కోరారు.

# ఎట్టకేలకు సినిమా థియేటర్‌లు తనిఖీ

తూర్పుగోదావరిజిల్లా. నేటి **అమరావతి : మే 27:** నిడదవోలు పట్టణంలో రాష్ట్ర ప్రభుత్వ ఆదేశాల మేరకు పలు సినిమా థియేటర్ల లో ఆకస్మిక తనిఖీలు చేసిన ఎమ్మార్వో బి.నాగరాజు నాయక్. అధిక ధరలు, అపరిశుభ్రత, మరుగుదొడ్ల నిర్వహణ, పానీయాలు ధరలు థియేటర్ లైసెన్సులు,పలు అంశాలపై తనిఖీ నిర్వహించిన నిడదవోలు తహసిల్దార్.




# గ్రామ వార్డు సచివాలయాల్లో రైస్ కార్డ్ లో మార్పు, చేర్పులకు అవకాశం

**కాల పరిమితి లేకుండా నిరంతర ప్రక్రియ గా రైస్ కార్డు సేవలు - జిల్లా కలెక్టర్ పి. ప్రశాంతి**

రాజమహేంద్రవరం. నివాస్ న్యూస్ ప్రతినిధి రైస్ కార్డు లలో మార్పులు, చేర్పులను గ్రామ, వార్డు సచివాలయాలు ద్వారా చేసుకునే అవకాశం రాష్ట్ర ప్రభుత్వం కల్పించిందని, ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకొని ఈ దిగువ పేర్కొన్న వాటికి సంబంధించిన సేవలు పొందవచ్చు అని కలెక్టర్ పి. ప్రశాంతి తెలియ చేశారు. రైస్ కార్డుల కు సంబంధించి కొత్త బియ్యం కార్డు పొందుటకు, బియ్యం కార్డు విభజన , సాధారణ విభజన ,వితంతువు/వితంతువు విభజన , విడాకుల విభజన (పిల్లలతో) , సింగిల్ మెంబర్ స్ప్లిట్ , వివాహ విభజన) , బియ్యం కార్డులో కొత్తగా సభ్యుల చేరిక (పుట్టుక కారణంగా లేదా వివాహం కారణంగా) , బియ్యం కార్డులో సభ్యుల తొలగింపు (మరణ సందర్భాలలో మాత్రమే) , తప్పు ఆధార్ సీడింగ్ యొక్క దిద్దుబాటు (ఒక తప్పుడు వ్యక్తి ఆధార్ మ్యాప్ చేయబడితే ), బియ్యం కార్డులో చిరునామా మార్పు (రైస్ కార్డులో చిరునామా మార్పు అవసరమైతే ) , బియ్యం కార్డు సరెండర్ (కార్డు యొక్క స్వచ్ఛంద సరెండర్) వంటి సేవలు మీ సమీపంలోని గ్రామ వార్డు సచివాలయం లో పొందవచ్చు అని పేర్కొన్నారు. పై సేవలు అందించేందుకు ఎటువంటి కాల పరిమితి విధించలేదనీ, ఈ. ప్రక్రియ నిరంతరం కొనసాగుతుందని జిల్లా కలెక్టర్ తెలియ చేశారు




కావున ఈ అవకాశాన్ని జిల్లాలో అర్హత కలిగిన లబ్దిదారులు సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

## సర్పంచ్ సుభాష్ కు అభినందన సత్కారం

ఆలమూరు (కోనసీమ) :నివాస్ న్యూస్ ప్రతినిధి రాష్ట్ర ఉత్తమ పంచాయతీ అవార్డు గ్రహీత, గ్రామ సర్పంచ్ సంగిత సుభాష్ కు ఘన సత్కారం జరిగింది. పినపళ్ల వెటర్నరీ డాక్టర్ ఈదల శ్రీనివాస్ చౌదరి మంగళవారం సర్పంచ్ సుభాష్ నివాసానికి వెళ్లి శాలువా కప్పి పుష్పగుచ్ఛం అందజేసి అభినందనలు తెలియజేశారు. భవిష్యత్ లో మరిన్ని విజయాలు, అవార్డులు సాధించి గ్రామాభివృద్ధికి విశేష కృషి చేయాలని ఆకాక్షించారు.

# రుహాని టాలెంట్ గుర్తించాల్సిందే..!



చి.ల.సౌ సినిమాతో తెలుగు తెరకు పరిచయమైన భామ రుహాని శర్మ. ఆ సినిమాలో స్ట్రాంగ్ ఉమెన్ గా రుహాని నటనకు మంచి మార్కులు పడ్డాయి. ఒక్క మూవీతోనే యూత్ లో రుహానికి మంచి ఫాలోయింగ్ ఏర్పడింది. ఇక ఆ తర్వాత రుహాని హిట్ సినిమాలో కూడ నటించింది. శైలేశ్ డైరక్షన్ లో విశ్వక్ సేన్ హీరోగా వచ్చిన హిట్ మూవీ కూడా అమ్మడి ఖాతాలో మరో హిట్ పడేలా చేసింది. ఆ తర్వాత డర్టీ హరి నూటొక్క జిల్లాల అందగాడు సినిమాల్లో కూడా నటించింది ఈ భామ. ఇక్కడే కాకుండా బాలీవుడ్ లో మ్యూజిక్ వీడియోలో కూడా రుహాని అదరగొట్టేసింది. ప్రస్తుతం ఆగ్రా మీట్ క్యూట్ సినిమాల్లో నటిస్తున్న రుహాని శర్మ గ్లామర్ షో చేయడంలో మాత్రం వెనకడుగు వెయట్లేదు. అమ్మడు చేస్తున్న ఈ షోకి రోజు రోజుకి తన ఫాలోవర్స్ పెరుగుతూ వస్తున్నారు. స్కిన్ షోలో నావెల్టీని జోడీస్తూ రుహాని చేస్తున్న ఫోటో షూట్ కి ప్రత్యేక ఆకర్షణ అవుతున్నారు నెటిజెన్లు. అంతేకాదు లేటెస్ట్ గా ఓ సాంగ్ కి డ్యాన్స్ చేస్తూ వీడియో చేసింది అమ్మడు. ఆ వీడియోని తన ఇన్ స్టా రీల్స్ లో షేర్ చేసింది. ఛాన్స్ దొరికితే ఎలాగోలా ప్రేక్షకులను మెప్పించాలని చూస్తున్న రుహాని శర్మ ప్రయత్నాలు వర్క్ అవుట్ అవుతున్నాయని చెప్పొచ్చు. అందం అభినయం రెండు కలగలిపి ఉన్న రుహానికి ఇంకా ఆశించిన స్థాయిలో గుర్తింపు రాలేదని చెప్పొచ్చు. తనకి ఇచ్చిన పాత్రలో మెప్పిస్తూ వస్తున్న రుహాని శర్మ స్టార్ సినిమా ఛాన్సుల కోసం ఎదురుచూస్తుంది. లేటెస్ట్ ఇన్ స్టా రీల్స్ తో సోషల్ మీడియాలో వైరల్ గా మారిన రుహాని శర్మ.

# ఈ వెయిటింగ్ దేనికోసం అమ్మడు..?

రెండు బ్యాక్ టు బ్యాక్ హిట్లతో మృణాల్ అదరగొట్టగా ఇక టాలీవుడ్ లో అమ్మడికి తిరుగులేదని అనుకున్నారు. సీతారామం సినిమాతో తెలుగు ప్రేక్షకులకు మెప్పించిన బ్యూటీ మృణాల్ ఠాకూర్ అంతకుముందు బాలీవుడ్ సీరియల్స్ తో పాటు సినిమాలు కూడా చేసినా రాని క్రేజ్ అమ్మడికి సీతారామం తో వచ్చింది. సినిమాలో సీతామహాలక్ష్మి, నూర్జహాన్ పాత్రల్లో మృణాల్ అదరగొట్టేసింది. టాలీవుడ్ కి మరో స్టార్ హీరోయిన్ వచ్చిందని అందరు ఫిక్స్ అయ్యారు. సీతారామం తర్వాత నానితో హాయ్ నాన్న సినిమా చేసింది అమ్మడు. ఆ సినిమాలో కూడా తన నటనతో ఇంప్రెస్ చేసింది. రెండు బ్యాక్ టు బ్యాక్ హిట్లతో మృణాల్ అదరగొట్టగా ఇక టాలీవుడ్ లో అమ్మడికి తిరుగులేదని అనుకున్నారు. సూపర్ ఛాన్స్ కొట్టేసిన శివానీ కానీ విజయ్ దేవరకొండతో చేసిన ఫ్యామిలీ స్టార్ సినిమా డిజప్పాయింట్ చేసింది. ఆ సినిమా హిట్ అయితే పరిస్థితి ఎలా ఉండేదో కానీ ఆ సినిమా ఫ్లాప్ అవ్వడం వల్ల మృణాల్ కెరీర్ రిస్క్ లో పడింది. రెండు హిట్లు పడినప్పుడు కాదు ఒక్క ఫ్లాప్ పడగానే బ్యాడ్ లక్ వెంటాడుతుంది. అందుకే తెలుగులో అమ్మడికి చేతిదాకా వచ్చిన సినిమాలు చేజారిపోయాయి. పోనీ బాలీవుడ్ లో ఏమైనా వరుస ఆఫర్లు ఉన్నాయా అంటే అక్కడ అరకొర అవకాశాలే తప్ప పెద్దగా ఛాన్స్ లు రావట్లేదు. ఐతే తెలుగులో కొన్ని ఆఫర్లు వస్తున్నా కూడా మృణాల్ వాటిని వెయిటింగ్ లో పెట్టినట్టు తెలుస్తుంది. మరి కెరీర్ అటు ఇటుగా ఉన్నప్పుడు కూడా ఈ వెయిటింగ్ లు గట్రా దేనికన్నది అర్థం కావట్లేదు. ఐతే ఒక ఆఫర్ కి ఓకే చెప్పాక దానికంటే బెటర్ ఆఫర్ వస్తే కష్టం కదా అని మృణాల్ భావిస్తుంది. ఐతే అలా వెయిట్ చేస్తూ ఆఫర్లను హోల్డ్ లో పెడుతూ వస్తే ఇక ఉన్న ఆ ఒక్క ఛాన్స్ కూడా చేజారే అవకాశం ఉంటుంది. కథల విషయంలో నచ్చక వెయిట్



చేయడం మంచి విధానమే కానీ మరీ మృణాల్ ఠాకూర్ ఇలా రెండు హిట్లు ఒక ఫ్లాప్ పడగానే డీలా పడిపోవడం ఆమె ఫ్యాన్స్ ని కన్ ఫ్యూజ్ చేస్తుంది. మృణాల్ మళ్లీ తిరిగి తెలుగులో వరుస సినిమాలు చేయాలని ఆమె ఫాలోవర్స్ కోరుతున్నారు. ఐతే సినిమాల పరంగా దూరంగా ఉంటున్నా అమ్మడు ఫోటో షూట్స్ తో ఆడియన్స్ కు రెగ్యులర్ గా టచ్ లోనే ఉంటుంది. తప్పకుండా మృణాల్ కి మళ్లీ మంచి అవకాశాలు రావాలని ఆమె ని ఇష్టపడే ఆడియన్స్ కోరుతున్నారు.


# అమ్మకు అచ్చు గుద్దిన అందం హీరోయిన్గా!

కోలీవుడ్ లో ఇప్పటికే మామ్ క్రేజ్ తో కొంత మంది భామలు హీరోయిన్లగా ఎంట్రీ ఇచ్చిన సంగతి తెలిసిందే. కోలీవుడ్ లో ఇప్పటికే మామ్ క్రేజ్ తో కొంత మంది భామలు హీరోయిన్లగా ఎంట్రీ ఇచ్చిన సంగతి తెలిసిందే. రాధ కుమార్తెలిద్దరు కార్తీక, తులసి ఇద్దరు ఎంట్రీ ఇచ్చారు. కానీ ఇండస్ట్రీలో వాళ్లు సక్సెస్ కాలేదు. కొన్ని సినిమాలు చేసి వెనుదిరిగారు. అలాగే యాక్షన్ కింగ్ అర్జున్ కుమార్తె ఐశ్వర్య కూడా లాంచ్ అయింది. కానీ ఆమె కూడా నిలదొక్కుకోలేకపోయింది. వివాహం చేసుకుని ఓఇంటిదైంది. కార్తిక కూడా పెళ్లి చేసుకుని స్థిరపడింది. ఇలా కెలికితే కొంత మంది భామల పేర్లు తెరపైకి వస్తాయి. అయితే ఇప్పుడా సెంటిమెంట్ ని బ్రేక్ చేస్తూ ముందకు సాగాల్సిన బాధ్యత ఈ నయ వారసురాళ్లపై ఉంది.



సుందర్ .సి-ఖుష్బూలకు ఇద్దరు అందమైన కుమార్తెలు అవంతిక, ఆనందిత ఉన్నారు. అవంతిక అయితే అచ్చంగా అమ్మనే పోలి ఉంటుంది. ఖుష్బూ నోట్లో నుంచి ఊడిపడినట్లే ఉంటుంది. ఇటీవలే ఇద్దరు చదువులు కూడా పూర్తి చేసారు. ఈ నేపథ్యంలో అవంతిక మ్యాకప్ వేసుకోవడానికి రెడీ అవుతోంది. తాజాగా అమ్మడు ఓ ఫోటోషూట్ లో పాల్గొంది. బ్రౌన్ కలర్ బ్లౌజ్ పై షర్ట్ ధరించి నేలపై కూర్చుని కెమారాకి వివిధ భంగిమల్లో ఫోజులిచ్చింది. కవ్వించే కిల్లర్ లుక్ లో కట్టిపడేసింది. అమ్మడి ఎదపై సొగసైన టాటూ తో వావ్ అనిపించింది.

నివాస్ సినిమా న్యూస్



అన్వేషి జైన్ హాట్ ఇన్ వైట్